# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 8, జులై 2024 | 16 పేజీలు


## రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన జువ్వాడి



కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లో భేటి అయ్యారు. కోరుట్ల నియోజకవర్గంలోని పంచాయితీరాజ్ రహదారుల అభివృద్ధికి సహకరించాల్సిందిగా మంత్రి కోరారని, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించాలని జువ్వాడి తెలిపారు.



6వ పేజీలో...

# విజృంభిస్తున్న విష జ్వరాలు

శుభ్రం చేయని డ్రైనేజీలు, పేరుకుపోతున్న చెత్త


వర్షం పడితే ఇళ్లలోకి వస్తున్న మురుగునీరు

పెరుగనున్న దోమల బెడద

చిన్నారులు వృద్దులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి

వర్షాకాలంలో నీరు నిలువకుండా శుభ్రత

జాగ్రత్త పాటిస్తేనే డెంగ్యూ, మలేరియా జ్వరాలు దూరం



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వర్షాకాలంలో నీరు నిలువకుండా ఉండడంతో పాటు పలు జాగ్రత్తలు తీసుకుంటేనే మలేరియా డెంగ్యూ విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండేందుకు ఎంతగానో అవకాశాలు ఉన్నాయి.వర్షాకాలం వచ్చిందంటే వర్షాలతో ఇండ్ల చుట్టూ నీటి నిల్వ ఉండడం రోడ్ల వెంట నీరు నిల్వ ఉండడం డ్రైనేజీలలో మురికి నీరు చెత్త ఎక్కువగా ఉండడం దీంతో దోమలు అధికం కావడంతో అనేకమంది డెంగ్యూ మలేరియా కలరా విషజ్వరాల బారినపడి ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా నష్టపోతున్నారు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి, 5 మున్సిపాలిటీలు ఉండగా రెండు కొత్త మండలాలతో పాటు 20 మండలాలు ఉన్నాయి.

## బీజేపీలోకి రావాలంటే.. రాజీనామా చేయాల్సిందే

ఈడీ కేసులున్న నేతలు బీజేపీలోకి రారు

రామాలయ సర్క్యూట్ కింద కొండగట్టు


ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి

కరీంనగర్-హసన్ పర్తి రైల్వేలైన్ సర్వే పూర్తి

అధ్యక్ష మార్పు అంశం హైకమాండ్ పరిధిలోనిది

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా

కరీంనగర్ మీడియాతో ఇష్టాగోష్టిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



వివరాలు 2వ పేజీలో...

కరీంనగర్,ప్రభాతవార్త: ఇతర పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు బీజేపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఆ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే అవకాశాల్లేవని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేసే అవకాశాలున్నాయని చెప్పారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన



2లో...

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

రుద్రంగి, ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి కోటి 43లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝూతో కలిసి శంకుస్థాపన చేశారు.

## భ్రూణ హత్యలకు కేరాఫ్ జమ్మికుంట, హుజురాబాద్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆడపిల్ల పుడుతుందని తెలిస్తేనే.. ఆదిలోనే చంపుతున్నారు. ఆనాడు ఒక తల్లి కడుపులో ఆడపిల్లగా పుట్టిన ఈనాటి ఈ డాక్టరమ్మను ఆనాడే తన తల్లి పిసికి సంపితే నేడు డాక్టరమ్మ అయ్యేదా.. ఆడపిల్ల అని ఆమెకు జన్మనిచ్చిన ఆ తల్లి ఒక ఆలోచన చేస్తే.. ఈరోజు వందలాది మంది గర్బస్త ఆడశిశువుల (అబార్షన్లు) భ్రూణహత్యలు జరిగి ఉండేవా.. చ.. చ. సభ్య సమాజం సిగ్గుపడుతూ తలదించుకుంటుంది. కొద్ది రోజుల క్రితం జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రిలో గర్బందాల్చిన యువతిని పరీక్షలు చేసి, పాతికవేలు నొక్కేసి ఆడపిల్ల పుట్టబోతుంది.. నీకు పెళ్లి కాలేదు.. అంటూ ఆ ప్రేమికులను, తల్లిదండ్రులను భయబ్రాంతులకు గురిచేసి, లక్ష 25 వేల రూపాయలు వారి నుండి సొమ్ము చేసుకుని, భ్రూణహత్యకు పాల్పడిన సంఘటనలో ఆరుగురిపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయింది



ఆరుగురిపై కేసు నమోదు..

కటకటలాపాలైన జమ్మికుంట ఆసుపత్రి పిఆర్‌వో

కలెక్టర్, సిపి, డిఎంఅండ్‌హెచ్‌వో.. మూడు అడుగులు వేస్తే.. డొంక కలుగుతుంది.. బ్రేక్ పడుతుంది

2లో..

# భ్రూణ హత్యలకు కేరాఫ్ జమ్మికుంట, హుజురాబాద్

మొదటి పేజి తరువాయి...

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి పిఆర్‌వో కటకటాలాపాలై కరీంనగర్ జైల్లో ఊచలు లెక్కబెడుతున్న సంఘటన సభ్యసమాజాన్ని నిగ్గతీసి ప్రశ్నిస్తుంది...? పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు కొంత కాలంగా బ్రూణహత్యలకు (అబార్షన్లకు) పాత జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాలకు కేరఫ్ అడ్రస్‌గా మారాయి. కొంత కాలం క్రితం ఇలాంటి బ్రూణహత్యల కేసులోనే.. ఒక ప్రైవేట్ ఆసుపత్రిని అప్పటి జిల్లా వైదాధికారులు సీజ్ చేసిన సంఘటన మరువకముందే.. జమ్మికుంట పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రి గత 25ఏళ్లుగా అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు అండగా నిలవడం.. పోలీస్ అధికారులను మచ్చిక చేసుకోవడం.. ఆ ఆసుపత్రి యాజమాన్యానికి వెన్నతో పెట్టిన విద్య. ప్రతియేట ఆ ఆసుపత్రిలో బయటపడే సంఘటనలు కొకొల్లాలు.. బయటపడని సంఘటన అనంత కోటి విషయాలు అని చెప్పక తప్పదు. అసలు విషయానికి వస్తే.. హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ఒక ప్రేమ జంట ప్రేమించుకున్నారు.. పెళ్లి చేసుకుందామని మరో అడుగు ముందుకు వేసారు (సహజీవనం). దీనితో ఆ యువతి గర్భం దాల్చింది. వారి ఇద్దరి కులాలు వేరు కావడంతో.. అమ్మాయి తల్లిదండ్రులు ససేమిర అనడంతో ఇక్కడ కథ అడ్డం తిరిగింది. ప్రేమించిన యువకుడికి ఎలాంటి సమాచారం లేకుండానే అమ్మాయి తల్లిదండ్రులు వారికి పరిచయం ఉన్న చిట్యాల మండలంలోని ఒక ఆర్ఎంపి వైద్యుడి ద్వారా జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చారు. వివాదస్పదాలకు కేంద్ర బిందువైన ఆ డాక్టరమ్మ సదరు గర్భం దాల్చిన యువతికి మూత్ర పరీక్షలు, రక్తపరీక్షలు చేసి ఐదువేల రూపాయలు తీసుకుంది. నీకు కడుపులో ఆడపిల్ల పెరుగుతుంది. 14వారాల నుండి 16వారాల గర్భం అని, యువతిని వారి తల్లిదండ్రులను భయబ్రాంతులకు గురి చేసింది. దీనితో ఆ యువతి ఆమె తల్లిదండ్రులు హుజురాబాద్ పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రి వైద్యున్ని సంప్రదించి, 2-3 రోజులు వేచి చూసారు. ప్రేమికులది కులం వేరుకావడం.. వారిద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం ఎక్కువ ఉండడంతో అబార్షన్ చేయించి, తరువాత ఆలోచిద్దాం అని, నమ్మబలికిన యువతి తల్లిదండ్రులు జమ్మికుంటకు చెందిన ఒక ప్రైవేట్ ఆసుపత్రి పిఆర్‌వో, ఆ ఆసుపత్రి వైద్యురాలు.. ఒక పథకం ప్రకారం జమ్మికుంట ఆసుపత్రికి రప్పించి, అబార్షన్ చేసారు. జరిగిన 15రోజుల తర్వాత ప్రేమించిన యువతి, తన ప్రేమికుడి దగ్గరకు రహస్యంగా వెళ్లి తనకు జరిగిన సంఘటనను కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపింది. వెంటనే ఆ వ్యక్తి పలువురి ఆలోచనలతో హుస్నాబాద్ ప్రాంతం కావడంతో.. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో అమ్మాయి తల్లిదండ్రులు, జమ్మికుంట ఆసుపత్రి పిఆర్‌వో, జమ్మికుంట ఆసుపత్రి డాక్టరమ్మ, హుజురాబాద్ ఆర్ఎంపి డాక్టర్, చిట్యాల ఆర్ఎంపి డాక్టర్, ఆరుగురిపై గత 25రోజుల క్రితం కేసు నమోదు అయింది. హుటాహుటిన హుస్నాబాద్ పోలీసులు జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చి విచారణ జరిపారు. ఆసుపత్రిలో ఉన్న డాక్టరమ్మలకు, డాక్టర్లకు ఎలాంటి సంబంధం లేదని, తానే స్వయంగా అబార్షన్ చేసానని, ఆ ప్రభుద్దుడైన పిఆర్‌వో తనపై నేరం మోపుకుని, పోలీసులకు తెలపడంతో.. హుస్నాబాద్ పోలీసులు సదరు పిఆర్‌వోను అరెస్టు చేసి, కరీంనగర్ సెంట్రల్ జైలుకు పంపిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



మిగతా ఐదుగురి అరెస్టుపై "ప్రభాతవార్త" హుస్నాబాద్ పోలీసులను ప్రశ్నించగా, కేసు నమోదు చేసామని, విచారణ జరుగుతుందని, ఆ విచారణలో వాళ్లు భాద్యులు అయితే.. వారి పేర్లు ఉండవచ్చు.. విచారణలో వారు బాధ్యులు కాకపోతే తొలగించవచ్చునని, హుస్నాబాద్ పోలీసులు తెలపడంతో.. పలు అనుమానాలకు తావు ఇస్తుంది. జమ్మికుంటలో ఒక కార్పోరేట్ ఆసుపత్రిగా చాలమని అవుతున్న ఈ ఆసుపత్రిలో కేవలం లింగా నిర్ధారణ పరీక్షలు.. బ్రూణహత్యలు లాంటి కేసులే ముఖ్యంగా జరుగుతున్నాయని, అందులో పనిచేసిన సిబ్బంది, వారి చేతిలో మోసపోయిన బాధితులు లబోదిబోమంటూ సోషల్ మీడియాలో వాయిస్ మేసేజ్‌లు పెడుతుండడంతో జమ్మికుంట పట్టణంలో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అబార్షన్‌లో ఎలాంటి సంబంధంలేని పిఆర్‌వో డాక్టరమ్మ జైలుపాలు కాకుండా కాపడడంలో అంతార్యం ఏమిటని...? ఇంక ఎంతమంది ప్రాణాలు తీస్తారని జమ్మికుంట ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో జరుగుతున్న బ్రూణహ్యాతలకు ఎందుకు జిల్లా వైద్యాధికారులు అరికట్టలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? రెండు నెలల క్రితం హుజురాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో వివాహం జరిగిన స్త్రీ అడపిల్ల అని తెలిసి, అబార్షన్ చేయించి, ఆ మృత శిశువును హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పడేసిన సంఘటన ప్రజలు ఇంక మరచిపోలేదు.. ఇన్ని ఘోరాలు.. నేరాలు జరుగుతున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి, జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాతలు ప్రభుత్వ ఆధేశాలను దృష్టిలో పెట్టకుని పెద్దమనస్సుతో ముగ్గురు ఉన్నతాధికారులు జరిగిన ఈ సంఘటనపై ముగ్గురు మూడు అడుగులు సమిష్టిగా ముందుకు వేస్తే.. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో జరుగుతున్న బ్రూణహత్యలకు బ్రేక్ పడుతుందని ఈ ప్రాంత ప్రజలు చేతులెత్తి జిల్లా అధికారులకు మొక్కుతున్నారు. జమ్మికుంట ఆసుపత్రికి సంబదించిన అనేక సాక్షాలను జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు అందించడంలో సమాయత్తం అవుతుండడంతో ప్రైవేట్ ఆసుపత్రుల డొ ంక కదులుతుంది..? పిఆర్‌వో అరెస్టుపై, జరిగిన సంఘటనలపై ఆసుపత్రి యాజమన్యాలను సామాజికవాదులు ప్రశ్నిస్తే.. ఇలాంటివి ఎన్నో జరుగుతుంటాయని మాకు అన్ని రకాల అండదండలు ఉన్నాయని బాహటంగా గల్లేగురేసుకుంటూ చెపుతున్న ఈ యాజమాన్యం అబార్షన్ చేసిన డాక్టరమ్మ పరారిలో ఉన్నట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి...

రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రతేక కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా అధికారులతో కలిసి కోటి 43లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌గా మరో మెట్టు ఎక్కించారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రుద్రంగి ప్రజల చిరకాల కోరిక అయిన 30పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. 6నెలల్లో భవన నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. దీంతో 15వేల జనాభ గల రుద్రంగితో పాటు చుట్టు ప్రక్కల గల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలవైద్య ఖర్చుల నిమిత్తం 2లక్షల ఆరోగ్యశ్రీ పరిమితి విధిస్తే నేడు సీఎం రేవంత్‌రెడ్డి 10లక్షలు పెంచడం జరిగిందన్నారు. నిరుపేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. గతంలో గ్రామస్థుల సహకారంతో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకోగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మంజూరు చేశారన్నారు. ప్రజాపాలనలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నపు వడ్లకు బోనస్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, అదికూడా ఏకకాలంలో రుణమాఎఫీ చేసేందుకు మంత్రవర్గం ఆమోదం తెలిపిందన్నారు. రైతుబంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతుబంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. 2008లో మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు ఏకకాలంలో ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 68వేల కోట్ల రుణమాఫీతో రాష్ట్రంలో 31వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రజాప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడేలా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. మీరిచ్చిన పదవి ద్వారా వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. నిజమైన రైతులకు రైతుభరోసా ఇస్తామన్నారు. అనంతరం రుద్రంగి మండల కేంద్రంలోని గండి వెంకటేశ్వరస్వామి ఆలయంనుండి నాగారం చెరువుకు గల కాలువ పనులను కలెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి కాలువపై బ్రిడ్జ్ నిర్మించేందుకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు, పీఆర్‌ఈఈ సూర్యప్రకాష్, డీఈ పవణకుమారి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, మండల వైద్యధికారి సంపత్, ఎస్సై అశోక్, ఎంపీఓ సుధాకర్, ఏఈ మనోహర్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, మోహన్‌రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సిరెడ్డి, లచ్చిరెడ్డి, గంగి నారాయణ, పల్లి గంగాధర్, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీజేపీలోకి రావాలంటే..
# రాజీనామా చేయాల్సిందే

మొదటి పేజి తరువాయి...



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేసే అవకాశాలున్నాయని చెప్పారు. కరీంనగర్ - హసన్ పర్తి రైల్వే లైన్ సాధ్యాసాధ్యాలపై రూ.20 కోట్లతో చేపట్టిన సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు.

**విభజన చట్టంలోని అంశాలపై రెండు రాష్ట్రాల సీఎంల భేటీపై...** గత కేసీఆర్ ప్రభుత్వం విభజన చట్టంలోని పలు అంశాలకు పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ధి కోసం మరింత జఠిలం చేసి సమస్యను నాన్చుతూ వచ్చారు. ఇప్పుడు ఆ అవసరం లేదు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యల పరిష్కారం లభించే అవకాశముంది. ఇప్పటికే కేసీఆర్ గోతికాడ నక్కలా ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా? అని ప్రయత్నిస్తున్నారు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. సీఎంలు చర్చించుకున్న విషయాలు మా దృష్టికి రావాలి కదా, రెండు రాష్ట్రాలు సానుకూలంగా ఉండడం మంచిదన్నారు.

**ఈడీ కేసులు, ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికపై...** ఈడీ, సీబీఐ సంస్థల విచారణకు, బీజేపీకి సంబంధమే లేదు. నరేంద్రమోదీ ప్రభుత్వం అవినీతి పరులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఈడీ కేసులన్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలు బీజేపీలోకి వచ్చే అవకాశాలు లేవు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మాదిరిగా రాజీనామా చేయకుండా బీజేపీలోకి వచ్చే అవకాశమే లేదు. బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు... ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదు? కాంగ్రెస్ పాలన నిజంగా బాగుంటే... పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలి. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే కచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుంది.

**అధ్యక్ష మార్పుపై...** స్టేట్ ప్రెసిడెంట్ మార్పు, నూతన అధ్యక్షుడి ఎంపిక అంశం పార్టీ జాతీయ నాయకత్వం చూసుకుంటుంది. కొత్త నేతలకు అధ్యక్ష పదవి ఇవ్వకూడదనే నిబంధన ఏమీ లేదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన పరిస్థితులుంటాయి. ఆ పరిస్థితులకు అనుగుణంగా ఎవరిని అధ్యక్షుడిని చేయాలనే దాడిపై అన్ని ఆలోచించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుటుంది.

**రామాయణ్ సర్క్యూట్, కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్‌పై...** రామాయణ సర్క్యూట్ కింద ఇల్లంతకుంట, కొండగట్ట ఆలయాలను అభివృద్ధి చేసే అవకాశం ఉంది. అందుకోసం నేను తప్పకుండా కృషి చేస్తా. ఎములాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం.. ప్రతిపాదనలు పంపాలని గత ప్రభుత్వాన్ని అనేకమార్లు కోరినా కేసీఆర్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. కనీసం ప్రతిపాదనలు కూడా పంపలేదు. కరీంనగర్-హాసన్ పర్తి రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సర్వే జరిగింది. రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. త్వరలోనే రైల్వే లైన్ నిర్మాణంపై నిర్ణయం జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డి అడిగితే స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగించలేదు. రాజస్తాన్, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకే కేంద్రం గడువు పొడిగించింది. గడువు పొడిగింపుతో కరీంనగర్ కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు వచ్చే అవకాశముంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తా అని అన్నారు.

# వానల కోసం వనభోజనాలు

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమై దాదాపు నెలరోజులు కావస్తున్నా భారీ వర్షాల జాడ లేకపోవడంతో రైతు కుటుంబాలతో పాటు సాధారణ జనం కూడా ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఆలస్యం కావడంతో నీటి వనరులన్నీ జలకళకు దూరంగా ఉన్నాయి. చెరువులు, కుంటలు, వాగులు బోసిపోయి కనిపిస్తున్నాయి. నార్లు పోసుకొని పొలాల్లో దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచిన రైతన్న వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నాడు. తొలకరి ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వానలకే కొంతమంది రైతులు వరి నార్లు పోసుకోగా వానలు లేక అవి ఎండిపోతున్నాయి. వర్షాల రాక ఆలస్యమయ్యే అవకాశం ఉందని గ్రహించిన మరికొందరు రైతులు వరినార్లు ఆలస్యంగా పోసుకోగా ఇప్పటికీ ఒక గట్టి వాన కురియకపోవడంతో దిగాలు చెందుతున్నారు. పొలాల్లో నాట్లు వేసేందుకు బురద దున్ని కూడా కొందరు రైతులు వాన కోసం ఎదురు చూస్తున్నారు. వానలు కురువాలని కనిపించిన దేవుడికల్లా మొక్కుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గూడూరు మండల కేంద్రంతో సహా మండలంలోని పలు గ్రామాలలో రైతు కుటుంబాలతో సహా పలు కుటుంబాలవారు వనభోజనాలకు తరలి వెళ్లారు. ఇకనైనా వరుణుడు కరుణించి భారీ వర్షాలు కురిపించాలని మనం కూడా కోరుకుందాం.

# పదవి ఉన్న లేకున్నా ప్రజలతోనే మా ప్రయాణం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**


పదవులు శాశ్వతం కాదని ప్రజాసేవ చేయడమే ముఖ్యమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లిలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు ,ఎంపీటీసీలు తూడి లక్ష్మీ దంపతులను కొత్తరెడ్డి ప్రేమలత దంపతులను మాజీ సర్పంచి విజేందర్‌రెడ్డి,కుమార్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,కవ్వంపల్లి సాయినాథ్,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఉపసర్పంచ్లు లను పెద్దపల్లిలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఈశ్వర్,జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ హాజరై మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ప్రజాసేవ చేయడానికి మాకు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ ఎంపీపీ రమాదేవి,రఘువీర్‌సింగ్,శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకుడు గంట రాములులతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్‌వోసి లను అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఓదెల మండలం కొలనూరు హరిపురం గ్రామాలకు చెందిన శ్రీనివాసరెడ్డి లక్ష్మణులు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుండగా వైద్య ఖర్చులకోసం శ్రీనివాస్‌రెడ్డికి 225000,లక్ష్మణ్‌కు 1,10,000 ద్వారా ఎల్ఓసి చెక్కులను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహము శివపల్లిలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదలు కష్టాల్లో ఉంటే ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే చింతకుంట అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌రావు,కర్ణాకర్‌రెడ్డిలు ఉన్నారు.



# గంజాయి అమ్ముతూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు

**రామగిరి, ప్రభాతవార్త :**

రామగుండం పోలీస్ కమీషనరేట్, రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ ఓసీపీ-11సెంటర్ వద్ద రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కొండవేణ అనిల్ తన స్నేహితులు అయిన మహాముత్తారం మండలం వాజినపల్లి గ్రామానికి చెందిన కొండేపాక రవికిరణ్, స్తంభంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజేష్ మరియు మంథని మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన ఎరుకల భాస్కర్, కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన సుతారి శ్రీకాంత్ అను ఐదుగురు వ్యక్తులు దాదాపు 75000రూపాయలు విలువ చేసే మూడు కిలోలు గంజాయిని, రెండు మోటార్ సైకిల్స్‌పై నాగేపల్లి ఎక్స్‌రోడ్ వైపు అమ్మడానికి తీసుకొని వస్తుండగా తేదీ. 6.7.2024 రోజున లద్నాపూర్ ఓసీపీ టు సెంటర్ వద్ద రామగిరి పోలీస్ బృందం వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుపడ్డారు. వెంటనే వీరి దగ్గర ఉన్న 3కిలోల గంజాయిని, 2మోటర్ సైకిల్స్(పల్సర్ మరియు హోండా షైన్)ని మరియు వారియొక్క మొబైల్ ఫోన్లను పంచుల సమక్షంలో రామగిరి ఎస్సై కాటారపు సందీప్‌కుమార్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తర్వాత వీరందరినీ మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అరెస్టుచేసి రిమాండ్ కోరకు మంథని కోర్టుకు పంపడం జరిగిందన్నారు. అవసరాలకు మరియు జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో ఎలాగైన తొందరగా సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారని, ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వీరు ఇదివరకే గంజాయి తాగే అలవాటు ఉండడం వలన గంజాయి అమ్మడం వల్ల ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని అట్టి డబ్బులతో వారి అవసరాలు తీర్చుకోవచ్చిని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కాంతారావు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి చుటుపక్కల గ్రామాలలో రహస్యంగా గంజాయి తాగుడుకు అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్మడం జరుగుతుందని మంథని సీఐ తెలిపారు. ఎవరైన గంజాయి అమ్మడం కానీ తాగడం కానీ వేరే ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.



## బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియ నిలిపివేయాలి

**-తెలంగాణ బ్లాకులు సింగరేణికి కేటాయించాలి**

**-ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం**

**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**

బొగ్గుబ్లాక్‌ల వేలం ప్రక్రియ నిలిపి వేయా లని తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం అన్నారు. నర్సం పేట పట్టణంలోని ఏఐఎఫ్టియు(న్యూ) కార్యాయలంలో జరిగిన హెచ్ఎల్ సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆవిర్భాం నుండి దాదాపు 130 సంవతసరాలకు చేరుకున్నాయి. రెక్కలు ముక్కలు చేసుకొని రక్తాన్ని చెమట చుక్కగా మార్చి ప్రాణ త్యాగాలతో నల్ల బంగారాన్ని వెలికి తీస్తూ దేశానికి వెలుగులు పంచుతూ తాము చీకట్లో బ్రతుకుతూ సంస్థకు జాతీయ, అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతలకు కారణం సింగరేణి చీకటి సూర్యులు, సింగరేణి సంస్థను సమస్త నష్టాల నుండి అధిగమించి ఉత్పత్తి, ఉత్పాదకతను చోదుకులుగా ఉండి నేడు ఉత్పత్తి టార్గెట్లను దాటుతూ వేల కోట్ల రూపాయల లాభాలను నేడు సంస్థ గడిస్తుందన్నారు. ఈ క్రమంలో తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్‌లపై కేంద్ర ప్రభుత్వం కన్నుపడింది. కేంద్ర జోక్యం చేసుకొని తెలంగాణలో బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఈ ప్రక్రియను నిలిపివేయాలని ఏఐఎఫ్టియు(న్యూ)గా కోరుతున్నాం. దేశవ్యాప్తంగా 61 గనులను గత నెల 21 నుంచి వేలం వేయులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. దేశంలోని ప్రజల కనీజ సంపద అయిన బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖనిజ సంపదలను అందులో భాగంగానే దేశంలోని ఆదివాసీ ప్రాంతాలలో ఉండబడిన ఆదివాసీలను అడవుల నుండి బలవంతంగా గెంటివేస్తూ హటవి హక్కుల చట్టాలను మార్పు చేస్తూ పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలమైన విధానాలను అవలం భిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎ ఫ్టి య్ యూ ( న్యూ ) నాయకులు రుద్రారపు ఎల్లన్న, ఐలన్న, యాకన్న, శ్రీను, మేష్, జనార్ధన్, మల్లన్న పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మెడికల్ వ్యాపారి మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం పెద్దపల్లి-మంథని ఫ్లైఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన మెడికల్ వ్యాపారి కాసనగొట్టు వేణు (50) మృతి చెందాడు. కాసనగొట్టు వేణు తన ద్విచక్ర వాహనం ఎపి 15 బిడి 3615 ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, ఫ్లైఓవర్ వద్ద టిఎస్ 09 0841 లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వేణును కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## క్రేన్ ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

ఆదివారం రాత్రి వ్యక్తిని క్రేన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని స్థానిక శ్రీరాంపూర్ రోడ్డు నుంచి సుల్తానాబాద్‌కు వస్తున్న క్రేన్ సుభాష్ నగర్‌కు రాగానే సుభాష్ నగర్ నుంచి నడుచుకుంటూ వెళ్తున్న పట్టణానికి చెందిన యాతరి శంకరయ్యను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో శంకరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల సగభాగం నుజ్జునుజ్జు అయ్యింది. మృతుడు కూలి పని చేసుకొని జీవిస్తాడు. సంఘటన స్థలానికి సిఐ సుబ్బారెడ్డి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు మృతుడి కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వలన మనస్థాపనకు గురై ఆత్మహత్య

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన వంగల శ్రీకాంత్ రెడ్డి (35) తన భూమి రెండు ఎకరాల భూమిని కొంత మంది తమ పేరు మీద రిజిస్ట్రేషన్ అక్రమంగా చేసుకోని తమను కొంతకాలంగా ఇబ్బంది పెడుతున్నారని, అదే విధంగా గతంలో గ్రామంలో అనేక పంచాయతీలు నిర్వహించిన తమ తీరు మారకపోవడంతో కొంతమంది తమకు వ్యతిరేకంగా భూమి అక్రమంగా పట్టా చేసుకున్న వారికి వత్తాసు పలకడంతో పంచాయతీ నిర్వీర్యం జరిగిందని అదే విధంగా గతంలో కూడా భూమి వివాదంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు తమపై దాడి చేశారు. ఈ క్రమంలో ఎవరికి చెప్పుకోవాలో ఏం చేయాలో అర్థం కాక మనోవేదన కు గురై కొంత కాలం కరీంనగర్ గుమస్తాగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఈ వివాదం గురించి కోర్టుకు వెళ్ళడం జరిగిందని, శనివారం కోర్టు నుండి నోటిసులు పంపడంతో నోటీసులు చూసి మనస్థాపానికి గురై మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోని ఆత్మహత్య గల కారణాలను అడిగి తెలుసుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం పంపారు. మృతుడి తల్లి వంగల సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు.



# కోరుట్ల వార్త

## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో నడుమ ఆలయమంతా మారుమ్రోగింది. తమ పిల్ల, పాపలు సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ ఒడిబియ్యం సమర్పించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కోరుట్లనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులు బోనం ఎత్తుకొని పెద్దమ్మ దయ వల్ల





బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులంతా ఇంటికో బోనం చొప్పున పెద్ద సంఖ్యలో బోనాలను మహిళంతా ఎత్తుకొని పుర వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాల ఈ ప్రాంత ప్రజలంతా సుఖ సంతోషాలతో, పంటలు సమృద్ధిగా పండి ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, భక్తులు, కుల సంఘ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోనల్-2 సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ముక్కాస్ కన్వెన్షన్ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ -2 సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా



అసోసియేషన్ జోనల్ వైద్యులు స్థానిక వైద్యులకు వైద్య, న్యాయపరమైన పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొనగా, ఐఎంఏ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కాశీప్రసాద్, బీన్‌రావు, అనూప్‌రావు, గంగాప్రసాద్, రేగొండ రాజేష్, పసునూరి మనోజ్, రమేష్, జగదీశ్వర్, ఇంద్రనీల్, అన్వేష్, నరేష్, రాజేందర్, వేణుగోపాల్, స్వాతి అనూప్, విజయశ్రీ, అనురాధ, గీత, ప్రియాంక, శృతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ఇంటర్మీడియట్ 1973-75 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు చేసిన రిటైర్డ్ అయిన వారు ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకొని ఆనందంగా గడిపారు. 50సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ చదువుకున్న అప్పటి విద్యార్థులు, ప్రస్తుత సీనియర్ సిటిజన్స్‌గా మారారని, ఒకరినొకరు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సరదాగా గడిపారు. మృతి చెందిన పూర్వ విద్యార్థులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, బర్ల సాయన్న, ఉయ్యాల నర్సయ్య, శ్యాముల్‌నాయక్, పుప్పాల ప్రభాకర్, వనతడుపుల మురళి, విశ్వనాథం, అశోక్, మేడి కిషన్, కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టనంలోని అంబేద్కర్, అరుంధతి, మాదిగ సంఘ భవన్‌లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు



ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్‌పల్లి లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ 30సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సబ్బండ వర్గాలకు ఎక్కడ ఏ న్యాయం జరిగినా, ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడిన సంస్థ ఎమ్మార్పీఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు శనిగారపు రాజేష్, చిట్యాల ప్రభాకర్, మహేష్, విజయ్, గంగరాజం, రాంబాబు, అంజయ్య, పృథ్వి, వినోద్, నరేష్, మహేష్, రాజం, రాజరెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్ట్ చేయాలి

**మరిపెడ,జూలై7,ప్రభాతవార్త**

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారకపేట గ్రామానికి చెందిన దళిత యువ ఎస్సై శ్రీనివాస్ పోలీస్ అధికారుల, తోటి సిబ్బంది వేదింపులు, అవమానాలకు



తట్టుకోలేక గత నెల మహబూబాబాద్‌లో పురుగులమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడగా హైద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడని ఇది చాలా దురదృష్టకరం అన్నారు. తన బాధను పైస్థాయి అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పత్తిపాటి వినయ్, పరుశురాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలి

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

**కురవి,జూలై7,ప్రభాతవార్త**

పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఈ నెల 18న మండలకేంద్రంలో నిర్వహించే సమావేశాలను జయప్రదం చేయాలని సిపిఐ



జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తురక రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి మతతత్వ విధానాలతో విద్వేషపురిత, విభజన రాజకీయాలు చేస్తూ కార్పోరేట్ అనుకూల విధానాలనతో జాతి సంపదను కొద్దిమంది వ్యక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, సారయ్య, రవి, ఉప్పలయ్య, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంబోడియా నుండి స్వదేశానికి గందంపల్లి వాసి

**బయ్యారం,జూలై7,ప్రభాతవార్త**

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నానని కంబోడియాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఇండియాకు వచ్చేలా సహాయం చేయాలంటూ వేడుకున్న బయ్యారం మండలం గందంపల్లికి చెందిన మున్షిఫ్ ప్రకాష్ వీడియో గత మే నెలలో వైరల్ కావడంతో స్పందించిన మాజీ ఎంపి మాలోతు కవిత అధైర్యపడొద్దని ధైర్యం చెప్పి యోగక్షేమాలు తెలుసుకొని తక్షణమే కంబోడియా దేశంలో ఉన్న తన మిత్రుడు హైద్రాబాద్ వాసి కిరణ్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి విషయం వివరించి అతనికి ప్రకాష్ ఫోన్‌నెంబర్ ఇచ్చి అతనితో మాట్లాడించింది. కంబోడియా నుండి ప్రకాష్ స్వదేశానికి వచ్చేలా మాజీ ఎంపి ఏర్పాట్లు చేస్తూ నిత్యం బాధితుడి యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రకాష్ ఇండియాకు చేరుకునేలా చేశారు. అందుకు ప్రకాష్, కుటుంబ సభ్యులు మాజీ ఎంపి మాలోతు కవిత, వారి స్నేహితుడు కిరణ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ మండల ఎస్సీసెల్ చైర్మన్‌గా జీడికంటి రాజ్‌కుమార్

**రఘునాథపల్లి, జూలై 7 ప్రభాతవార్త :**

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీడికంటి రాజ్‌కుమార్‌ను రఘునాథపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ చైర్మన్‌గా నియమిస్తూ ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర నియామక పత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా జీడికంటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చిన పదవిని కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు కృషిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, గుగులోతు కొమురెల్లి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# జూలై 10 కార్మికుల డిమాండ్స్ డేని జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జూలై 10న జరిగే కార్మికుల డిమాండ్స్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ కార్మికులకు పిలుపునిచ్చారు.జగిత్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తానని చెప్పిందని,సహజ వనరులైన బొగ్గు బావులను ప్రైవేటీకరణకు పూనుకున్నదని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా,మండల,పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల నిరసనలు,ధర్నాలు చేసి డిమాండ్స్ డేని నిర్వహించడం జరుగు తుందని ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికులకు ఈపిఎఫ్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిన యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారని,దేశ సహజ వనరులైన బొగ్గు గనులను,దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు గనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని అక్రమ తొలగింపులు,బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ కార్మికుల సమస్యలపై జూలై 10న జరిగే కార్మికుల డిమాండ్స్ డే కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి పులి మల్లేష్,నాయకులు రాజేంధర్ ,రాజన్న ,పోచయ్య,అశోక్,నచ్చయ్య,గంగయ్య,పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు చెయ్యాలి

**బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి**

**విద్యా వాలంటీర్లను నియమించాలి**

**టిఎస్సీపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తూ,ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులతో పలు పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను తాత్కాలిక సర్దుబాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 1947 మంది ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులుగా 2162 మంది ప్రాథమిక పాఠశాల ప్రదానోపాద్యాయులుగా 5870 మంది స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు పొందారని దీని ద్వారా అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని దీని వల్ల బదిలీలు అయిన 25036 ఉపాధ్యాయుల స్థానంలో చాలా వరకు రిలీవర్ ఉపాధ్యాయులు రాలేదని దీని ద్వారా బదిలీ అయిన సంతోషం లేకుండా పూర్వపు పాఠశాలలోనే పనిచేస్తూ చాలా మంది ఉపాధ్యాయులు మనోవేదనకు గురి అవుతున్నారని అధికారులు బదిలి అయిన వారిని వెంటనే రిలీవ్ చేస్తూ దీని ద్వారా ఏర్పడ్డ ఖాళీలతో పాటు ఈ సంవత్సరం పదవి విరమణ పొందుతున్న దీర్ఘకాలిక,ప్రసూతి సెలవుల్లో ఉన్నవారి స్థానంలో తాత్కాలిక ఉపాద్యాయులు సర్దుబాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్,ప్రదాన కార్యదర్శి సర్వ సతీష్, కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్,భోగ శ్రీనివాస్,ఉస్కుల జనార్ధన్,బండారి సతీష్,చుక్క కిరణ్, వంశీ ,సుధాకర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తాజా మాజీ ఎంపిటిసి సభ్యునికి గ్రామ యువకుల సన్మానం

**భీమారం,ప్రభాతవార్త :**

భీమారం మండలం కమ్మరిపేట రెండు గ్రామాల ఎంపిటిసి సభ్యుడు పల్లి అర్జున్‌కు భీమారం యువకులు పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా గ్రామానికి ఎంపిటిసి చేసిన సేవలను కొనియాడారు.అలాగే శాలువాతో సన్మానించారు.తాజా మాజీ ఎంపిటిసి పల్లి అర్జున్ మాట్లాడుతూ తనకు పదవి ఉన్న లేకున్నా ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా నాయొక్క సేవలు అందిస్తానని చెప్పారు.అలాగే మీ అందరి ప్రేమాభిమానాలు నా మీద ఇలాగే ఉండలాని కోరారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల యువకులు ,నాయకులు చెక్కాపెల్లి రఘు,చెక్కపల్లి సంజీవ్,బక్కురి నరేష్,మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్,రాకేష్, రాజబోస్,సురేంధర్, అనిల్,గణేష్ ,వినయ్, శేఖర్‌గౌడ్ ,కర్ణేష్, మల్లయ్యగౌడ్,కొత్తపల్లి రాకేష్,వంశీ,గ్రామ యువకులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**భీమారం,ప్రభాతవార్త :**

భీమారం మండల కేంద్రంలో 30 సంవత్సరాల ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది.అలాగే మందకృష్ణ మాదిగ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల సంఘం అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్‌మాదిగ,ఉప అధ్యక్షుడు మకిలి కుమార్,అధికార ప్రతినిధి నల్ల నర్సయ్య,టాయ్స్ భీమారం మండల అధ్యక్షుడు బంగారు దీపక్,సుంకపాక అంజయ్య,దువాస నారాయణ,చిలివేరి నాగరాజ్,నల్ల గణేష్,అంబటి గోపి,నల్ల రాజేష్,మండలంలోని అన్ని గ్రామాల కుల పెద్దలు,కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకల్ని విజయవంతం చేశారు.




# జగిత్యాల వార్త

## తుంగూర్‌లో ఎలనంపుడు వేడుకలు ముగింపు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో ఎలనంపుడు వేడుకలు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.పూర్వపు రోజులుగా వస్తున్న ఆచారంగా ప్రతి గ్రామంలో చీడ,పీడల నుండి అంటు వ్యాధుల నుండి బూత,ప్రేత,పిశాచాల నుండి రక్షణగా ఉండడం కోసం గ్రామ బంధనం చేసి పూజలు చేసుకుంటే ఎటువంటి బాధలు ఉండవని విశ్వాసంతో గ్రామ ప్రజలు ఈ ఎలనంపుడు వేడుకలు చేస్తారు.ఐదు రోజుల పాటు ఊరిలో ఊరికి నలువైపులా గ్రామ దేవతలకు పూజలు చేస్తూ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఊరిలో ఉన్న ప్రజలు గ్రామ పెద్దలు అన్ని కుల సంఘాల వారు కలిసి ఐక్యంగా విరాళాలు సేకరించి ఒక పండుగ లాగా జరుపుకున్నారు.43 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇప్పుడు అలాంటి కార్యక్రమం జరుపుకున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగూర్ గ్రామ ప్రజలు అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు పెద్ద సంఖ్యలో పాలుపంచుకున్నారు.



## పవర్ లిఫ్టింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలో ధర్మపురి మండలం,మగ్గిడి గ్రామానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థిని భూక్యా శ్రావణి గోల్డ్ మెడల్ సాధించింది.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి 47 కేటగిరిలో బెంచ్ ప్రెస్‌దేడ్లిఫ్ట్‌లో 250 కిలోల బరువును లేపి గోల్డ్ మెడల్ సాధించింది.ఈ సందర్భంగా శ్రావణిని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ముత్యం బుచ్చన్న,ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్,అధ్యాపకులు అభినందించారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి, రుద్రంగి మండలంలో విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేష్ తెలిపారు. రుద్రంగి 33కెవి ఫీడర్ మెంటెనెన్స్ ఉన్నందున మల్యాల, రుద్రంగి సబ్ స్టేషన్ పరిధిలోని విలేజ్‌లలో మల్యాల, చెరువుకుంటపల్లి, రుద్రంగిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## కరాటే బెల్ట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బండాలింగాపూర్ విద్యార్థులు

**మెట్‌పల్లి అర్భన్, ప్రభాతవార్త:**

మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో జె.కె. ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ కరాటే శిక్షకులు నవీన్ ఆధ్వర్యంలో మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో ఆదివారం నిర్వహి ంచారు. 22 మంది విద్యార్థులు పాల్గొనగా సీనియర్ మెరిట్ విభాగంలో మహిత, శ్రీహర్షిని, మనితేజ్, హాశ్వంత్, జూనియర్ మెరిట్ విభాగంలో మన్విష్, అశ్వంత్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇలాంటి యుద్ధ విద్యా లాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ శారీరక మానసిక వికాసానికి ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మస్టార్ ప్రవీణ్‌కుమార్, కరాటే శిక్షకులు నవీన్, విశ్వతేజ, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## గుంజు వాడకట్టు సంఘ అధ్యక్షునిగా పడిగెల శ్రీనివాస్

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆర్యవైశ్య గుంజు వాడకట్టు సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా ప్రముఖ న్యాయవాది పడిగెల శ్రీనివాస్‌ను పట్టణ నాగస్పందన హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పడిగెల శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి సదాశివకుమార్, చీలమంతుల శివకుమార్, పాంపట్టి అరుణ్, ఎలగందుల సంతోష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాంబాద్ ఎంపి అరవింద్ పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.శ్రీనివాస్ ఇటీవల అనార్యోగంతో మరణించగా ఆదివారం వారి కుమారుడు ఎంపి ధర్మపురి ఎంపి అరవింద్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## అక్రమ విద్యుత్‌పై చర్యలేవి

**రుద్రంగి, ప్రభాతవార్త :**


కేంద్రంలోని గొర్రెగుట్ట ప్రాంతంలో కొట్టంలో విద్యుత్ అక్రమ వినియోగం జరుగుతున్న సెస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇదే కొట్టంలో వడ్రంగులు ఫర్నిచర్ తయారు చేస్తూ కార్ఖానా





నడిపిస్తున్నారు. విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ సంస్థకు నష్టం వాటిల్లిస్తున్నారు. చాలా రోజులనుండి అక్రమంగా వినోయోగిస్తున్న విద్యుత్ సరఫరా జరుగుతున్న స్థానిక సిబ్బంది ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రధాన రహదారికి కనుచూపులోనే విద్యుత్ అక్రమ చౌర్యం జరుగుతున్న పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ విద్యుత్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు



మొదటి పేజి తరువాయి...

వర్షాకాలం మొదలై 20 రోజులు కావస్తున్న ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతుండగా రాబోవు రోజుల్లో వర్షాలు అధికంగా పడడంతో వాతావరణ మార్పులు తోపాటు వర్షపు నీరు ఇళ్ల ముందర రోడ్ల వెంట ఎక్కువగా ఉంటే దోమలు అధికం కావడం ఇళ్లలోకి రావడంతో చిన్నారులకు వృద్దులకు అనారోగ్యం విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.అనేక మున్సిపాలిటీలలో పూర్తిస్థాయిలో చెత్త చెదారం తీయకపోవడంతో వర్షాలు పడ్డ సమయంలో వర్షపునీరు ఎక్కువగా రావడం చెత్త చెదారం కాలువలలో తట్టుకొని మీరు బయటికి వెళ్లాక పలు కాలనీలలో ఇండ్లలోకి రావడం చెత్తతీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు.మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో ముందుగానే మురుగు కాలువల ఉన్న చెత్తాచెదారం పూర్తిస్థాయిలో తీసివేస్తేనే వర్షపు నీరు ఇండ్లలోంచి వచ్చే నీరు వెళ్లిపోవడంతో రోడ్డుపైకి రాకుండా ఉంటాయి.ముందు జాగ్రత్తగా నీరు నీలోకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు డ్రైనేజీలో చెత్త నిలువ లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.వర్షాకాలం వస్తుందంటే చాలు,అనేక రకాల వ్యాధులు,ఇన్ఫెక్షన్లను మోసుకుని వస్తుంది.అనేక విష జ్వరాలు వచ్చేందుకు సిద్ధంగా ఉంటాయి.ఈసారి కూడా వర్షాకాలం మొదలైంది.అయినా వర్షాలు ఇంకా గట్టిగా పడడం లేదు.కానీ మనం ఈ సీజన్‌లో వచ్చే పలు కామన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే.కొన్ని సూచనలు పాటిస్తే వాటిని రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు.

**01.డెంగ్యూ,చికెన్ గున్యా,మలేరియా**

దోమలు కుట్టడం వల్లపై వ్యాధులు వస్తాయి.అందువల్ల దోమలు మన ఇంటి పరిసరాల్లో వృద్ధి చెందకుండా చూసుకోవాలి.ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ఇంట్లో దోమ తెరలను వాడాలి.మస్కిటో కాయిల్స్,రీపెల్లెంట్లు,ఒడోమాస్ క్రీములు ఉపయోగించాలి.దోమలు కుట్టకుండా చూసుకుంటే చాలు.పై వ్యాధులు రాకుండా ఉంటాయి.

**02.డయేరియా**

వర్షాకాలం సీజన్‌లో అపరిశుభ్రంగా ఉండే,కలుషితమైన నీరు,ఆహారాలను తీసుకుంటే డయేరియా వస్తుంది.జీర్ణాశయంలో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడుతాయి. విరేచనాలు,వాంతులు అవుతాయి.దీన్ని నివారించాలంటే శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి.ఆహారం వేడిగా ఉండగానే తినేయాలి.ఆహారం వండేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.బయట చిరుతిళ్లు జంక్‌ఫుడ్ తినడం మానేయాలి.వీలైనంత వరకు హోంఫుడ్‌నే తీసుకోవాలి.ఇలా చేస్తే డయేరియా రాకుండా ఉంటుంది.

**03.జలుబు,ఫ్లూ**

వర్షాకాలంలో జలుబు,ఫ్లూ జ్వరం సహజంగానే ఎవరికైనా వస్తుంటాయి.దీంతో తుమ్ములు,దగ్గు వస్తాయి.ఇవి ఇతరులకు జలుబు,ఫ్లూ జ్వరాన్ని వ్యాపింపజేస్తాయి.అందువల్ల ఒకరికొకరు దూరంగా ఉండాలి.షేక్ హ్యాండ్ ఇవ్వరాదు.ఇతరులు వాడే ఏవస్తువునూ వాడరాదు.అలాగే ఈ వ్యాధులు ఉన్నవారు తుమ్మినా,దగ్గినా ముక్కుకు అడ్డంగా కర్చీఫ్ లాంటివి పెట్టకోవాలి.ఇలా చేస్తే ఈ రెండు వ్యాధులు రాకుండా ఉంటాయి.

**04.టైఫాయిడ్,పచ్చకామెర్లు(జాండిస్)**

కలుషితమైన నీటిని తాగడం వల్ల టైఫాయిడ్,జాండీస్ వస్తాయి.దీని వల్ల జ్వరం ఉంటుంది. టైఫాయిడ్‌ఓల జీర్ణాశయంపై ప్రభావం పడుతుంది.జాండీస్‌లో లివర్‌పై ప్రభావం పడుతుంది.పరిశుభ్రమైన నీటిని తాజా ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఈ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.చల్లని నీటిని తాగడం మానేయాలి.బయట అమ్మే శీతల పానీయాలు తాగరాదు.ఇంటి బయట ఆహారాన్ని తగ్గించాలి.నీటిని బాగా మరిగించి తాగితే ఇంకా మంచిది.టైఫాయిడ్,జాండిన్‌లు రాకుండా ఉంటాయి.

**05.కలరా**

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్లో కలరా కూడా ఒకటి.పరిశుభ్రతను పాటించడం వల్ల ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు.వేడివేడి తాజా ఆహారం తినాలి.పరిశుభ్రమైన నీరు సేవించాలి.బయటకు వెళ్లి వచ్చినప్పుడు టాయిలెట్‌కు వెళ్లి వచ్చాక,చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.ఇలా చేస్తే కలరా రాకుండా అడ్డుకోవచ్చు.




**06.నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి**

**ఎండి సమీయోద్దిన్,వైద్యాధాకారి జగిత్యాల జిల్లా**

వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,టైపాయిడ్ చికెన్ గున్యా ఇలాంటి విష జ్వరాలు ఎంతగానో వస్తాయని జ్వరాలు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షపునీరు ఇంటి చుట్టూ నిలువకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెట్టి లార్వా ఎక్కువ దోమలు ఉత్పత్తి అయి విషజ్వరాలు వస్తాయన్నారు.పగటిపూట దోమ కుడితే డెంగ్యూ జ్వరం వస్తుందని విష జ్వరాలు రాకుండా కాచివడబోసిన నీరే తాగాలని ఆహారపదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భూజించాలని మస్కిటో కాయిల్స్ వాడాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని పలుజాగ్రత్తలు వహిస్తేనే విష జ్వరాలు దరిచేరవని పేర్కొన్నారు.

## ధరల నియంత్రణలో విఫలమైన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

ఇప్పటికే గత పది సంవత్సరాల నుంచి అన్ని రంగాల్లో మార్కెట్ లో అన్ని రకాల వస్తువుల మీద, గ్యాస్, పెట్రోల్, డీజిల్ తదితర మౌళిక వస్తువుల మీద విపరీతమైన ధరలు పెంచుతున్న కూడా ధరలను కట్టడి చేయడంలో ఈ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బోయినిపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.... జియో, ఎయిర్‌టెల్ సంస్థల మీద ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో ఈరోజు పేద, మధ్య తరగతి ప్రజల పట్ల ఈ బిజెపి ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. కేవలం అనిల్ అంబానీ, ముకేశ్ అంబానీ ల ఆస్తులను ఎలా పెంచాలని నరేంద్ర మోడీ తాపత్రాయపడుతున్నారనే తప్ప పేదల గురించి ఆలోచించడం లేదని వారు అన్నారు. వెంటనే ప్రజల పై భారం మోపకుండా పెరిగిన ధరలను తగ్గించాలని ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, అనుముల లింగారెడ్డి, గూడ లచ్చిరెడ్డి, పెంతల యాదిరెడ్డి, కడుతుల రవి, ఆవుల రాములు, కొనుకటి రవి, కొనుకటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**శ్రీవాసవి ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆర్యవైశ్యుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఆదివారం



పట్టణంలోని వాసవి గార్డెన్స్ లో జిల్లా ఆర్యవైశ్య విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్ 2024 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్,ప్రాజెక్టు కమిటీ కన్వీనర్ మైలారపు రాంబాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పదవ తరగతి,ఇంటర్లలో 2024 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లా ఆర్యవైశ్య సుమారు 150 మంది విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా అందించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానం,ప్రశంసపత్రం ,జ్ఞాపిక,మెడల్స్ ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో మునుముందు అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు రాణించే అవకాశాలున్నాయన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ వాసవి ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు.వేములవాడ,కొండగట్టు ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు.రాజకీయాలకతీతంగా ఆర్యవైశ్యుల ఉన్నతకి సేవలు అందిస్తానని తెలిపారు.కాగా కార్యక్రమానికి హాజరైన అతిథులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు,విద్యార్థులకు,నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి,వేములవాడ వైశ్య సత్రాల చైర్మన్లు,బుస్సా శ్రీనివాస్,తాటికొండ



పవన్,జిల్లా రైస్మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నూనె శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పిప్పరి అనిత,మోటూరి శ్రీనివాస్,మోటూరి అనిత,దువ్వ రాజులతోపాటు జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య విద్యార్థులు,సంఘ నాయకులు,పలువురు అధికారులు,అనాధికారులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయుల అక్రమ స్పౌస్ బదిలీలపై చర్యలు తీసుకోవాలి : తపస్ డిమాండ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వివిధ క్యాడర్లలో ప్రత్యేక కేటగిరి కింద పలువురు ఉపాధ్యాయులు తప్పుడు విధానాలతో జిల్లా కేంద్రానికి సమీపాన బదిలీ ఉత్తర్వులు పొందినారని నిబంధనలకు విరుద్ధంగా వీరి బదిలీలు జరిగాయని స్పౌస్,ప్రత్యేక కేటగిరి బదిలీలన్నింటిని పరిశీలించి సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి వినతిపత్రం సమర్పించింది.ఈ కార్యక్రమంలో తపస్‌జిల్లా అధ్యక్షప్రదాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినిపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులుగా బోగోజి ముకేష్ ఖన్నా నియామకం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల ఇందిరాభవన్‌లో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల నియోజకవర్గం సేవా దళ్ అధ్యక్షులుగా బోగోజి ముకేష్ ఖన్నాకు ఆదివారం నియామకపత్రం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఈ సందర్భంగా బోగోజి ముకేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేంధర్‌కు జిల్లా అధ్యక్షులు మారుతి,బాపూజీకి దన్యవాదాలు.కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారు






## ఘనంగా బోనాల పండుగ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ మున్నురుకాపు సంఘం అధ్వర్యంలో బోనాలు నిర్వహించారు.అషాడమాసం ప్రారంభం అయినందున శాంతినగర్ మున్నురు కాపు సంఘం నాయకుడు శ్రీకాంత్ అధ్వర్యంలో ఇంటింట మహిళలు బోనాలు నిర్వహించారు . ఉదయం బోనం తయరు చేసి కొత్త దుస్తులు ధరించి నెత్తిన బోనం ఎత్తుకొని సంఘం అధ్వర్యంలో ర్యాలీగా డప్పు చప్పులతో ముత్యల పోచ్చమ్మ దేవాలయం చేరుకొని బోనాలు,మొక్కులు సమర్పించుకున్నారు. దూమల రంజిత్,



## అటో యూనియన్ అధ్వర్యంలో మైసమ్మ,పొచమ్మలకు మొక్కులు సమర్పన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణంలోని వెంకంపేట 36వార్డు అటో యూనియన్ అధ్వర్యంలో మైసమ్మ,పోచమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అషాడమాసంలో అమ్మవారి మొక్కులు సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కల్లూరి రాజు, గౌరవ సలహాదారుడు బొల్లి రాంమోహన్,నాయకులు అంబలా మల్లేశం,శేఖర్, మనోహర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో రేగుల బాలరాజు అనే వ్యక్తి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు 2003 - 2004 సంవత్సరం కలిసి చదువుకున్న అతని స్నేహితుల అందరూ కలిసి ఆ కుటుంబానికి 52,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



# దొడ్డి కొమురయ్య అడుగు జాడల్లో నడుచుకోవాలి

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు**
**దొడ్డి కొమురయ్యసినిమా నిర్మాణం ఒక చరిత్ర**
**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్**
**అన్నికుల సంఘాల కలయికతో సినిమా నిర్మాణం**
**దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ**
**జగిత్యాల జిల్లా చైర్మన్ మానాల కిషన్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని పలువురు పేర్కొన్నారు.జీవిత నిర్మాణం గురించి ఆదివారం జగిత్యాల టౌన్‌హాల్‌లోని రాజేశంగౌడ్ ఆఫీసులలో సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో మాజీ జెడ్పిచైర్మన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో దొడ్డి కొమురయ్య చరిత్ర ప్రపంచానికి తెలియవలసిన అవసరం ఎంతో ఉంది అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ వీరుల చరిత్ర బయటికి రావాలని ఆమె ఆకాంక్షించారు.దొడ్డి కొమురయ్య సినిమా జగిత్యాల జిల్లా చైర్మన్ మానాల కిషన్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణం నిజంగా ఒక సంచలనం అని అన్నారు.అన్ని కులాలతో ఈ సినిమి నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.ప్రతి జిల్లా నుండి 30 మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మహేష్,తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హైదర్ అలీ నవాబ్,చైనీ నగేష్,రాజగౌడ్,సామాజికవేత్త తవుటు రాంచంద్రం,గంగపుత్ర సంఘం సీనియర్ నాయకులు శ్రీనివాస్,మహామేరు సంఘం నాయకులు రమేష్,మహేంద్ర సంఘం లచ్చన్న,సీనియర్ నాయకులు పద్మశాలి సంఘం త్యాదాసు నాగయ్య పాల్గొన్నారు.అనంతరం దొడ్డి కొమురయ్య సినిమాలో నటించేందుకు నటీనటులు,సింగర్,డాన్సర్స్ ఎంపిక చేశారు.

## కొండగట్టు అంజన్న సేవలో జనగామ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజన్న స్వామివారిని ఆదివారం జనగామ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రవీంద్ర శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సాంప్రదాయ రీతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పల్లెల్లో.. ఆషాడ బోనాలు పూజలు షురూ

**- గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు.. వనభోజనాలు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అన్ని మాసాలలోకెల్లా ఆషాడమాసానికి.. గ్రామదేవతలు, కులదేవతలకు ప్రత్యేక పూజలు ఉంటాయి. శుభదినాలు.. శుభ కార్యక్రమాలు ఉండవంటారు.. పండితులు. ఆషాఢమాసం తొలిరోజు ఆదివారం కావడంతో.. గ్రామాలలో గ్రామ దేవతలకు పూజలు ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాలలో ఉండే.. గ్రామ ప్రథమ దేవత బొడ్రాయి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు పసుపు, కుంకుమ పెట్టి పూజలు చేస్తారు. అనంతరం గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు, గ్రామ పొలిమేర దేవతలు, కులదేవతల ఆలయాలకు పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, బాలమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, దుర్గమ్మ, పెద్దమ్మలకు పసుపు, కుంకుమలు, మామిడాకులతో మేకలు, గొర్రెలను బలిచ్చే కాలం ఆషాడమాసం. గ్రామాలలో వరుణదేవుడి కరుణ వల్ల సమృద్ధిగా వర్షాలు కురవాలి, పాడి పంటలు సమృద్ధిగా పండాలి.. పిల్లపాపలు, గొడ్డు, గోద సల్లంగా ఉండాలంటూ గ్రామ దేవతలకు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మాసం.. ఆషాడమాసం అంటారు పెద్దలు. అమ్మవార్లకు పసుపు, కుంకుమలు, చీర, సారేలు నివేదిస్తారు. పూర్వకాలంలో అమ్మవారు.. మొక్కులమ్మ, కొలుపులమ్మ, ముత్యాలమ్మ, సోకి ప్రాణాలు పోయే రోజులని, అనాటి నుండి గ్రామ దేవతలకు ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజిస్తే.. ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు రావని పల్లె ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో తొలిరోజు ఎల్లమ్మ తల్లి ఆలయాలలో భక్తులు తొలిపూజలు నిర్వహించారు. ఈ నెల రోజుల పాటు గ్రామాలలో ప్రజలు కులాల వారిగా, వీదుల వారిగా వనభోజనాలు (వంటలకు) పిల్ల, పాపలతో కలిసి సకుటుంబంగా ఇండ్లకు తాళాలు వేసి, పొద్దు పొద్దున్నే గ్రామ శివారులో ఉన్న పోచమ్మ తల్లి ఆలయాలలో మేకలను, గొర్రెలను బలిఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి, మాంసహారాలతో వంటలు వండి గ్రామ దేవతలకు ఆరగించి, ఎంతటి క్షుద్రశక్తిఅయినను ఊరి పొలిమేర దాటి గ్రామంలోకి రాకుండా గ్రామ దేవతలకు ఆనా (ఒట్టు)వేసి సల్లంగా సూడు తల్లి.. అంత నీ దయే అంటూ ఇండ్లకు చేరుకుంటారు.

## హుజురాబాద్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 వసంతాలు పూర్తయిన సందర్భంగా, మహజన నేత మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ గాంధీ నగర్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలుగా మాదిగల ఆత్మగౌరవం హక్కుల కోసం పోరాటం చేస్తూనే మానవీయకోణంలో అన్ని వర్గాల ప్రజలకు ఒక్క కవచం లాగా అండగా నిలిచిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు. ఆయన జాతి కోసం, సమాజం కోసం జీవితాన్ని అంకితం చేస్తూ పోరాటం చేస్తున్నారు. అదే విధంగా జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు ఇచ్చినప్పటికి పాలకులు నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ కార్యరూపం దాల్చకపోవటం వల్ల మాదిగ ఉప కులాల విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వివరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కమిటి చైర్మన్ రొంటాల సుమన్, సైదాపూర్ మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట రాజాం, ఎంఎస్ఎఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల సాగర్, కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రొంటాల రాజ్‌కుమార్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు మొలుగూరి కొమురయ్య, రిటైర్డ్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఇల్లందుల సమ్మయ్య, అంబేద్కర్ జయంతి కమిటి మాజీ అధ్యక్షులు తునికి సమ్మయ్య, కళాకారుడు మేకల నవీన్, బొడ్డు మధుకర్, ముక్క రామస్వామి, బత్తుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల మధ్య 'పేక' ముక్కలాట

**- రైతుల వేషంలో స్థావరంపై పోలీసుల దాడులు**
**- సిఐ మొగిలి ఆధ్వర్యంలో పక్కా స్కెచ్ - జిల్లాలో చర్చనీయంశంగా మారిన సంఘటన**



**సిరిసిల్ల బ్యూరో, జూలై 07, ప్రభాతవార్త :** ఎవరి కంట పడకుండ వచ్చని పంట పొలాల మధ్య పేక ముక్కలాట జోరుగా సాగుతోంది. పేకాటతో అనేక కుటుంబాల బతుకులు ఆగమై రోడ్డున పడుతున్న సంఘటనలు అనేకం జరుగుతూనే ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామ పంట పొలాల మధ్య గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండ పేకాట ఆడుతున్నారు. గ్రామంలో పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందుతుందనే ఆలోచనతో కొంత మంది పంటపొలాలను తమ పేకాట స్థావరాలుగా మార్చుకుని పేకాట ఆడుతున్నారు. ఈ విషయం గమనించిన కొంత మంది సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలికి సమాచారం అందజేశారు. నాలుగు రోజుల క్రితం సిరిసిల్ల రూరల్ సిఐగా బాధ్యతలను మొగిలి స్వీకరించారు. వచ్చి రాగానే పంట పొలాల మధ్య స్థావరాలు ఏర్పాటు చేసుకుని పేకాట ఆడుతున్నారనే సమాచారం సిఐకి రావడంతో అక్కడకు వెళ్ళడానికి పక్కాగా స్కెచ్ వేశారు. పేకాట స్థావరాలకు వెళ్ళాలంటే పొలాల ఒడ్లపై నడుచుకుంటూ వెళ్ళాల్సి ఉంటుంది. పోలీసుల రాకను గమనించి పేకాటరాయుళ్ళు పారిపోయే అవకాశం ఉంటుందని సిఐతో పాటు పోలీసులు రైతుల మాదిరిగా వేషాలు మార్చారు. పేకాట ఆడుతున్న వ్యక్తులు కూడ పేకాట ఆడుతుంటే ఎవరైనా వస్తే కనిపించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. పోలీసులను చూస్తే పేకాట రాయుళ్ళు పారిపోతారనే ఉద్దేశ్యంతో రైతులు, కూలీలుగా లుంగీలు, కండువాలు వేసుకుని పొలం ఒడ్లపై నుంచి అనుమానం రాకుండ వెళ్లారు. ఇది గమనించని పేకాట రాయుళ్ళు రైతులనుకుని వారి ఆటలో నిమగ్నమయ్యారు. దగ్గరికి వచ్చే దాకా పేకాట ఆడుతున్న వ్యక్తులు పోలీసులను గుర్తించలేకపోయారు. దగ్గరకు వచ్చి ఒక్కసారిగా దాడులు చేయడంతో పేకాటరాయుళ్ళు ఖంగుతిన్నారు. పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేయడంతో పాటు వారి నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసులు వినూత్నంగా సంఘ విద్రోహ శక్తుల ఆట కట్టించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. రైతుల వేషంలో వెళ్ళి పేకాట రాయుళ్లను పట్టుకున్న సంఘటన జిల్లాలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. సిరిసిల్ల సిఐ మొగిలి బాద్యతలు చేపట్టగానే సినీ పక్కీలో దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడంతో పోలీసులపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసుల దాడులతో పేకాట రాయుళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.



**పేకాట, గంజాయి రవాణాపై కఠినంగా వ్యవహరిస్తాం..**
**సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి హెచ్చరిక**

పేకాట, గంజాయి మత్తు పదార్థాల విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తామని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి హెచ్చరించారు. పోలీసులే కంట పడకుండ పంటపొలాల్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం రాగానే తాము రైతు కూలీల్లాగా అనుమానం రాకుండ వెళ్ళినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైన పాల్పడితే ఊరుకోమని కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు చూడడం లేదని ఎవరైనా పేకాట ఆడడం, గంజాయి, మత్తు పదార్థాలు అమ్మడం లాంటివి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. పేకాట ఆడినా, గంజాయి మత్తు పదార్థాలు విక్రయించినా సమాచారం అందించాలని ప్రజలను సిఐ కోరారు.

## గోరింటాకు వేడుకలు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :** ఆషాడ మాసాన్ని శూన్యమాసమని ఆషాడ మాసంలో శుభకార్యాలు చేయరని, ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నవని, ఈ ఆషాడ మాసంలోనే అందరూ గోరింటాకు తప్పకుండా పెట్టుకోవాలని కోరుతూ గోరింటాకు వేడుకలను ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీదుర్గాదేవాలయంలో గోరింటాకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, మహిళలంతా గోరింటాకు పెట్టుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# 15 రోజుల్లో కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులకు టెండర్లు

- జాతీయ రహదారుల విస్తరణపై బండి సంజయ్ స్పెషల్ ఫోకస్
- నిర్ణీత గడువులోగా విస్తరణ పనులను పూర్తి చేయాలని ఆదేశం





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి విస్తరణ పనులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రధానంగా కరీంనగర్-జగిత్యాల, కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులపై ఫోకస్ పెట్టారు. ఆదివారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో సమావేశమయ్యారు. కరీంనగర్ నుండి వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయి, ఎప్పుడు ప్రారంభిస్తారు, పుల అంశాలపై అధికారులతో చర్చించారు. కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధించి 15 రోజుల్లోపు టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని బదులిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపొందించిన వంద రోజుల ప్రణాళికలో కరీంనగర్-జగిత్యాల రహదారి వస్తరణ పనుల అంశం ఉండటంతో సెప్టెంబర్‌లోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసుకుని పనులను ప్రారంభించే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ రహదారికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ 40 శాతం మేరకు పూర్తయ్యిందని, త్వరలోనే భూసేకరణ ప్రక్రియను సైతం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సుమారు రూ.2,227 కోట్ల అంచనా వ్యయంతో 58 కిలోమీటర్ల పొడవున చేపట్టే విస్తరణ పనుల్లో భాగంగా 6 మేజర్, 18 మైనర్ బ్రిడ్జిలతో పాటు 195 కల్వర్టులను నిర్మించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు ప్రస్తావించగా.. సంబంధిత జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు కరీంనగర్ నుండి వరంగల్ వరకు జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిపై మంత్రి బండి సంజయ్ ఆరా తీయగా ఇప్పటి వరకు 37 శాతం పూర్తయ్యాయని, 2025 జూలై నాటికి విస్తరణ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గట్టుదుద్దెపల్లి, చెంజర్లలో భూ సేకరణ విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు. వెంటనే కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పితితో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. కరీంనగర్ ఆర్డీవోను పిలిపించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే కొన్ని చోట్ల సర్వీస్, స్ట్రక్చరల్ రోడ్ల ఏర్పాటుపై ప్రజల నుండి వినతులు అందుతున్నాయని అధికారులు పేర్కొనడంతో ప్రజలకు, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బండి సంజయ్‌తో పాటు ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, అధికారులు కృష్ణారెడ్డి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు రమేశ్ త్రిపాఠి, కమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన న్యాయ చట్టాలతో సత్వర న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి అమల్లోకి నూతన న్యాయ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీలిమ, రిటైర్డ జిల్లా న్యాయమూర్తి, చైర్మన్ ఫర్ స్టేట్ ల్యాండ్ అక్విసెషన్ ట్రిబ్యునల్ అజిత్ సింహరావులు పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులోని విధిత్ గార్డెన్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పోలీసులు, న్యాయవాదులకు నూతన న్యాయ చట్టాలపై ఆదివారం అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ జ్యోతి ప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, చైర్మన్ ఫర్ స్టేట్ ల్యాండ్ అక్విసెషన్ ట్రిబ్యునల్ అజిత్ సింహరావుకు జిల్లా జడ్జి నీలిమ జ్ఞాపిక అందజేసి సత్కరించగా బార్ అసోసియేషన్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. ధనిక పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని నూతన న్యాయ చట్టాలను తీసుకరావడం జరిగిందని, వాటిని పోలీసులు, న్యాయవాదులు ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. అనంతరం అజిత్ సింహారావు మాట్లాడుతూ బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళకుండా అన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని మూడు రోజుల్లోగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారన్నారు. అరెస్ట్ అయిన బాధితుడు విషయాన్ని తనకు సంబంధించిన వ్యక్తులకు పరిస్థితి తెలియజేసే వీలుంటుందని బాధితులతో పాటు నింధితులకు కూడా ఎఫ్ఐఆర్ కాఫీ నకలును ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలలలోనే పూర్తి కావాలని, వారికి ఉచితంగా వైద్య చికిత్స అందించాల్సి ఉంటుందన్నారు. 14 ఏళ్ళలోపు బాలికలపై అత్యాచారానికి పాల్పడిన వారికి, గ్యాంగ్ రేపుకు పాల్పడిన వారికి ముందస్తూ బెయిలు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. చిన్నారులతో పని చేయిస్తే గతంలో కనీసం మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించే వారు, కానీ కొత్త చట్టాతో పదేండ్ల వరకు జైలు శిక్ష, ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. వివాహానికి సంబంధించిన తప్పుడు వాగ్గానాలు, పెళ్లి చేసుకుంటానని లైంగికంగా వాడుకొని మోసం చేసిన వాటికి కొత్త నిబంధనలు తీసుకురావడం జరిగిందన్నారు. నూతన చట్టాలను న్యాయవాదులు, పోలీసులు అవగాహణ చేసుకోవాలని, ప్రజలకు తెలియజేస్తూ బాధితులకు అవగాహణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, వడ్డేపల్లి శ్రీనివాస్, అలాల శంకర్, మగ్గిడి వెంకటనర్సయ్య, ఎలుముల రాంబాబు, కంతి మోహన్‌రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, నేరేళ్ళ శ్రీధర్, జిల్లా వెంకటేశ్వర్లు, న్యాయవాదులు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగేల గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రోజు సాయంత్రం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మంగేలా గ్రామంలో గంజాయి, మత్తు పదార్థాలు, మూడ నమ్మకాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మూఢ నమ్మకాలకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరాలకు గురైనచో వెంటనే రిపోర్టు చేయాలని తెలియజెప్పారు. యువతను క్రికెట్ కిట్టు, వాలీబాల్ కిట్టు అందజేశారు. యువత దేశానికి గొప్ప శక్తి అని నేరాలను వివరించడంలో యువత ముందుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్‌కుమార్, డిఎస్పీ రఘుచందర్, సిఐ కృష్ణారెడ్డి, ఎస్సై కుమారస్వామి, మంగేల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల అనాధాశ్రమం సందర్శన



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ 9, 10వ తరగతి విద్యార్థులు డీర్ పార్క్ దగ్గరలో వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అనాధాశ్రమం విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్యతో కలిసి సందర్శించారు. ఆశ్రమంలో గల చిన్నారులతో విద్యార్థులు కొద్దిసేపు మాట్లాడి వారి యొక్క మనోభావాలను, వారు అక్కడ ఉంటున్నటువంటి పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య మాట్లాడుతూ.. ఇక్కడ ఉన్నటువంటి చిన్నారులకు తల్లిదండ్రులు లేనటువంటి లోటు వారు ప్రతి కష్టానికి తట్టుకొని నిలబడేటటువంటి తత్వం, ప్రతి పని ఇక్కడున్నా చిన్నారులు స్వయంగా వారే చేసుకోవడం, చక్కని ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండడం వీరిని చూసి మీరు అర్థం చేసుకోవాలని, మా పాఠశాలలోని హాస్టల్ విద్యార్థులకు ఇలాంటి సామాజిక స్పృహ కలిగించేటటువంటి ఇలాంటి కార్యక్రమంతో ఈ ఆదివారం పిల్లల విరామ సమయాన్ని ఈ విధంగా సద్వినియోగం చేయడం విద్యార్థులకు ఎంతో ముఖ్యమని భావించి ఈ సందర్శన చేయడం జరిగిందన్నారు.

## పదవులకు మాత్రమే విరమణ... ప్రజా సేవకు కాదు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పదవులకు మాత్రమే విరమణ... ప్రజా సేవకు కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిలాల కేంద్రంలోని రాఘవాపూర్‌లో గల బిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం పదవీ విరమణ పొందిన తాజా మాజీ ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించిన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల పదవులకు మాత్రమే విరమణ, ప్రజా సేవకు కాదని అన్నారు. ప్రజాప్రతినిధులుగా అవకాశాలు రావడమే గొప్ప విషయమని, ప్రజా ప్రతినిధులు కావడం అదృష్టమని, వచ్చిన అవకాశాన్ని గౌరవించి, 5 సంవత్సరాలు ప్రజల సేవల్లో పని చేస్తారో వారే చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. ప్రజలతో ఎన్నికైన వ్యక్తిని సరైన సేవలు అందించిన అని తెలుసుకుంటారో వారే నిజమైన ప్రజా సేవకులని, గత కెసిఆర్ పలనలో ప్రజలకు ఏ విధమైన సౌకర్యాలు కల్పించారు, మన పార్టీ ఉంటే ప్రజలకు, ప్రాంతానికి మంచి జరుగుతుందని స్వార్థం ఉంటుందని, అందుకే మన పార్టీ గెలవాలి అనుకుంటామని అన్నారు. గెలుపు ఓటములు సర్వసాధారణమని, పార్టీ ఓటమి చెంది ఉన్నది... ఈ సమయంలో కొంత మంది పార్టీ మారుతున్నారని, పార్టీ మారితే వాళ్ల ఉన్న విలువలే తగ్గుతాయని, కానీ బిఆర్ఎస్‌కు ఏ విధమైన నష్టం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, గంట రాములు యాదవ్, కౌన్సెలర్ మారుతి, గజవెల్లి పురుషోత్తం తదితరులున్నారు.

## వైకుంఠదామంలో మొక్కలను నాటిన బిజెపి యువ మోర్చా కార్యకర్తలు



**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో అఖండ భారతవని స్వాప్నికులు, జనసంఘ్ వ్యవస్థాపకులు, స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా గ్రామ శివారులోని స్మశాన వాటికలో రావి, వేప, మర్రి చెట్లను బిజెపి యువ మోర్చా కార్యకర్తలు గ్రామ యువకులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన ఆర్టికల్ 370 రద్దు కోసం జమ్మూకాశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత, జాతీయ వాది, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. బలిదాన్ దివాస్ నుండి జయంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నాడి రాజిరెడ్డి, రామన్నపేట బూత్ అధ్యక్షులు మల్యబోయిన రాజు, నాయకులు కొమటిరెడ్డి రామ మోహన్ రెడ్డి, నల్లగొండ నవీన్ కుమార్, కాయతోజు వెంకటేష్, ముస్కు విజేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కొత్తకొండ మల్లేశం, బద్దం సుదర్శన్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల, ప్రభాత వార్త:**
పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హస్పటల్ లో చేరగా లక్ష్మణ్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,10,000 ఎల్ఓసి చెక్కును అందజేసి, అలాగే కొలనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హస్పటల్ లో చేరగా శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,25,000 ఎల్ఓసి చెక్కులను ఆదివారం ఉదయం వారి వారి కుటుంబ సభ్యులకు శివపల్లి గ్రామంలో తన నివాసంలో ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే విజ్జన్న అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, అదే విధంగా మా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ధర్మపురి అరవింద్‌ను పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు దివంగత ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందడంతో.. ఆదివారం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి నిజామాబాద్ వెళ్లి దివంగత నేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు, ప్రస్తుత ఎంపి ధర్మపురి అరవింద్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల గొప్ప నేతగా ధర్మపురి శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందిన మహా నాయకుడని, దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్‌కు హుజురాబాద్‌కు విడదీయరాని బంధం ఉందని, హుజురాబాద్ అభివృద్ధికి ఆ రోజుల్లో శ్రీనివాస్ చేసిన సేవలు చిరస్థాయిగా ఉన్నాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. పద్మశాలి కులస్తులు అత్యధిక ఉండే హుజురాబాద్ మండలంలో రంగాపూర్ గ్రామంలో బాపూజీ చేనేత సహాకార సంఘానికి ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి, వందలాది కుటుంబాలకు చేయుతనిచ్చారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. అనాటి దివంగత గొప్ప నేతలు గుడిసెల వెంకటస్వామి, సింగాపూర్ రాజేశ్వర్‌రావ, కేతిరి సాయిరెడ్డిలతో ఆయనకు ఉన్న పరిచయాలు హుజురాబాద్ ప్రాంతానికి ఎంతగానో దోహదం చేసాయని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కమలాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోడేటి రాజు, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం దండోరా దళపతి మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాట్లాడుతూ..... మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలుగా మాదిగల ఆత్మగౌరవం హక్కుల కోసం పోరాటం చేస్తూనే మానవీయకోణంలో అన్ని వర్గాల ప్రజలకు ఒక్క కవచం లాగా అండగా నిలిచిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు. ఆయన జాతి కోసం, సమాజం కోసం జీవితాన్ని అంకితం చేస్తూ పోరాటం చేస్తున్నారు. అందుకోసం మనమందరం మందకృష్ణ మాదిగ నాయకత్వం పోరాటం చేయాలని కోరారు. మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు. రాజ్ కుమార్, చంద్రమొగిళి, అనుదీప్,, ప్రభాకర్,, శాంతి కుమార్, పుల్ల బిక్షపతి, కుమార్, సాగర్, ప్రవీణ్ మాదిగలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకోని ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం వీణవంక మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు జెండా ఆవిష్కరించి చేసి కేక్ కట్ చేశారు. దీనికి ముఖ్య అతిధిగా హజరైనా జిల్లా నాయకుడు రేణికుంట్ల సాగర్ మాదిగ మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ 30 ఏళ్ళుగా వెనుకడుగు వేయకుండా పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించి అనేక ఫలాలు అందించిన కృష్ణ మాదిగ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరె అరుణ్, జిల్లా నాయకులు దేవునూరి శ్రీనివాస్, అంబాల మధునయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## గంజాయి పట్టివేత



**పాలకుర్తి, ప్రభాత వార్త:**
మహారాష్ట్ర నుంచి బస్సులో పాలకుర్తి మండలంకు అక్రమంగా రవాణా చేస్తున్న 100 గ్రాముల గంజాయిని బసంత్ నగర్ ఎస్ఐ స్వామి ఆదివారం పట్టుకున్నారు. ఎస్ఐ స్వామి తెలిపిన వివరాల ప్రకారం... బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీ చేసే క్రమంలో పోలీసులను చూసి రామారావుపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేంద్ర, రావుల నవీన్ పారిపోయేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు పట్టుకోని విచారించగా మహారాష్ట్ర నుంచి బస్సులో రూ. 5వేలు విలువ చేసే గంజాయిని పాలకుర్తి మండలంకు తరలిస్తున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## భీరప్ప విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం గూడెం గ్రామంలో ఆదివారం శ్రీ భీరప్ప స్వామి విగ్రహ ఎత్తుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు శ్రీ భీరప్ప విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పంటలు సమృద్ధిగా పండి అందరూ సుఖసంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భీరప్ప స్వామి అందరికి అండగా ఉండాలని, ఆ భీరప్ప స్వామి అందరికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలర్ కార్డుల విధానాన్ని బేషరతుగా రద్దు చేయాలి

## - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్ర.కా మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు ఎల్లో, రెడ్ కార్డులు జారీ చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్న యాజమాన్యం వైఖరిని ఎఐటియుసి తరుపున ఖండిస్తూ, వెంటనే నూతన కార్డుల విధానాన్ని బేషరతుగా రద్దు చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశంలు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురి చేసే విధంగా నల్ల చట్టంగా యతారు చేసింద వారు ఆరోపించారు. ఎలాంటి సమాచారం లేకుండా, కార్మిక సంఘాలతో చర్చించకుండా నూతన కార్డుల విధానాన్ని ప్రవేశ పెట్టడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. దీని వల్ల కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికైనా యాజమాన్యం నూతన కలర్ కార్డుల విధానిన్ని రద్దు చేయాలని, లేకుంటే మరిన్ని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బొగ్గు బ్లాకుల వేలానికి వ్యతిరేకంగా నేటి నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, మిట్ట శంకర్, దొంత సాయ్యన్న, ఎంఎ.గౌస్, సిద్ధమల్ల రాజు, మానాల శ్రీనివాస్, పర్లపల్లిరవి, రామస్వామి, ఎం.సంపత్, తాని రాజబాబు తదితరులున్నారు.




# నాణ్యతతో హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

## - సాంఘిక సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులు ప్రారంభం

## - ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు సాంఘిక సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను ఎక్కడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్‌లోని 48వ డివిజన్‌లో రామగుండం పాత మున్సిపల్ ఆఫీస్ పక్కన ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులు రెండు కోట్ల రూపాయలతో సాంఘిక సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి చోటులేదని, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ ముస్తాఫా, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, యూత్‌కాంగ్రెస్ గోదావరిఖని టౌన్ నాయకులు శివ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మోబిన్ తదితరులున్నారు.



# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ, మందకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు మాతంగి కుమార్ ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించగా, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల రజనీకాంత్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల రజనీకాంత్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఉప్పులేటి పర్వతాలు, మంద కొమురయ్య కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు రాసమల్ల రవి కుమార్ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు, రేషన్ బియ్యం కోటా పెంపుదలలో కూడా ఎంఆర్‌పిఎస్ అలుపెరగని పోరాటాలు చేసి సాధించిందని అన్నారు. ఎస్సీల్లో 59 కులాలకు సమానంగా సామాజికంగా న్యాయం జరగాలంటే, వర్గీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతి తక్కువ కాలంలో వర్గీకరణను సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె బాపు, దశరథం, రాజమ్మ, రాంబాబు, మాటూరి నర్సింగం, రమేష్, స్వామి, బాబా తదితరులున్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని కంటి వైద్య నిపుణులు లక్కం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్‌లోని పికే రామయ్య కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ఎన్‌వి రమణా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 మంది నిరుపేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, చుక్కల మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్కం బిక్షపతి, నాయకులు మడిపల్లి మల్లేష్, ఆర్ఎంపి జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# బోనం సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు కుటుంబ సభ్యులతో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం ప్రజలను చల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కారకులైన వారిపై హత్యానేరం నమోదు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కారకులైన అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డిని, ఐదుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగం నుంచి తొలగించాలని, అదేవిధంగా వారిపై హత్యా నేరం నమోదు చేసి, అరెస్ట్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత వర్గానికి చెందిన ఎస్ఐ శ్రీరాములు శ్రీనును అవమానించి, ఆత్మహత్యకు కారకుడైన సిఐ జితేందర్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు సన్యాసి నాయుడు, సుభాని, శేఖర్, శివనాగరాజు, ఉమెన్ పిసి నాగరాణిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, హత్యా నేరం కింద అరెస్ట్ చేసి, ఉద్యోగాల నుంచి తొలగించాలని, శ్రీరాముల శ్రీను కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# షుగర్, బ్లడ్ ప్రెజర్ టెస్టులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

లయన్స్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ ఊర్వశీ థియేటర్ వద్ద షుగర్, బ్లడ్ ప్రెజర్ టెస్టింగ్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించారు. షుగర్‌తో బాధ పడుతున్న వారికి, హైబ్లడ్ ప్రెజర్ వారికి పాటించాల్సిన ఆహారపు అలవాట్లు వివరించారు. కొత్తగా షుగర్ డిటెక్ట్ అయిన వారిని ఫాలో అప్ టెస్ట్‌ల కోసం ఆసుపత్రికి సజెస్ట్ చేశారు. ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ సునీత ఆధ్వర్యంలో జరుగగా, డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, సెక్రటరీ బీనాసింగ్, ట్రెజరర్ తిరుమల, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మీవాణి, సీనియర్ సభ్యులు డాక్టర్ వనజ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ శశికళ, జోన్ చైర్ పర్సన్ లయన్ రాజేందర్ తదితరులున్నారు.




# ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తుల స్వీకరణ

## - సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2024-25 విద్యా సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి విద్య కోర్సులైన టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ కోర్సులు నేర్పించేందుకు ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులతోపాటు నేర్పించే కోర్సు సర్టిఫికేట్, అనుభవం, విద్యార్హత సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో జత చేసి జిఎం కార్యాలయంలో అందజేయాలని, మరిన్ని వివరాలకై పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించాలని, దరఖాస్తులకు ఆఖరు తేదీ ఈ నెల 15సోమవారం లోపు అందజేయాలని తెలిపారు.



# పవర్‌లో లేకున్న..బిఆర్ఎస్ పవర్‌ఫుల్‌పార్టీ

**రాబోయే ఎన్నికల్లో 13స్థానాలలో గులాబీ జెండా ఎగురవేస్తాం**

**పార్టీ భవిష్యత్తులో యువతకే ప్రాధాన్యత**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్**

**జడ్పీటీసీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశం**





*మానకొండూర్, ప్రభాతవార్త :*

మాపార్టీ పవర్‌లో లేకున్న బిఆర్ఎస్ పవర్‌ఫుల్ పార్టీ అని రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు ఐదు సంవత్సరాల పదవీకాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీకాలం ముగిసిన జడ్పీటీసీ, ఎంపీపీలను పుష్పగుచ్ఛం, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ భవిష్యత్తులో పార్టీలో పనిచేసే యువతకే 70శాతం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగడం సహజమని, ఓటేసి గెలిపించిన ప్రజలకు పదవి ఉన్నలేకున్న ప్రజాసేవ చేయాలన్నారు. జవాబుదారి తనంతో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేసిన సేవలను ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతినిత్య ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమే పరమవధిగా భావించి నప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. పదవీ విరమణ పొందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు పదవీకాలంలో ప్రజలకు స్వార్థ సేవలు అందించారని ప్రజల విశ్వాసాన్ని, మనస్సును గెలిచారని ప్రజల మదిలో పదికాలాలపాటు నిలిచి ఉంటారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని, కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. 33శాతం మహిళ రిజర్వేషన్లు వస్తే మహిళలకు అవకాశాలు వస్తాయని, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో పదవులు అందిపుచ్చుకుంటారని పదవి విరమణ పొందిన మహిళా ప్రజా ప్రతినిధులకు సూచించారు. మాపార్టీ ప్రతిపక్షంలో ఉన్న బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తామని తెలిపారు. నాడు పులిలా ఉన్న మోడీ నేడు పిల్లిలా తయారై ప్రాంతీయ పార్టీలకు సంకన చేరిండన్నారు. ప్రాంతీయ పార్టీలకు మనగాడే లేదన్నా మోడీ ఆప్రాంతీయ పార్టీ నాయకుల వద్దకు చేరి పవన్, చిరంజీవిల సంకన చేరింది నిజం కాదా అని ఎద్దేవా చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు ఉమ్మడి రాష్ట్ర సమస్యల విషయమై భేటీ అయ్యి ఏం సాధించారని, కమిటీ వేశామని చెబుతున్నారని అలాంటి కమిటీలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేయలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నక్కలా కాచుకొని ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడడం సరైంది కాదని, బిడ్డ బండి సంజయ్ బిఆర్ఎస్ నేతలు నక్కలు కాదు పులిలా ఉన్నామని వినోద్‌కుమార్ హెచ్చరించారు. భవిష్యత్తులో కేసీఆర్ నాయకత్వంలో పూర్తి స్థాయిలో పనిచేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాజకీయ జీవితంలో పదవులు శాశ్వతం కాదని నాయకులకు ప్రజాసేవే పరమావధని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రయత్నించే వారే రాజకీయాల్లో రాణిస్తారని, పదవుల్లో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆయన తెలిపారు. పార్టీకోసం నాయకులు పనిచేయాలని ప్రజలు పనిచేయించుకునేందుకు ప్రతిపక్షాల నాయకుల వద్దకు వస్తారని గుర్తుచేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ క్యాడర్‌కు అనేక సమస్యలు వస్తాయని వారికి అండగా నిలవాలన్నారు. కరీంనగర్ జిల్లా అంటేనే కేసీఆర్‌కు ఇష్టమని ప్రతిఒక్కరు కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మైండ్ గేమ్ ఆడుతోందని, ఆనాడు వైస్రాయ్ హోటల్లో చంద్రబాబు ఆడిన నాటకాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని దుయ్యబట్టారు. పార్టీ నుండి ఎందరు వెళ్లిపోయిన పార్టీ డీలా కాదని, మనం ప్రజల వెంబడి ఉండాలని లక్ష్యంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిచదు కులగణన జనగణన అంటూ దాటవేస్తుందని విమర్శించారు. పదవులకు మాత్రమే వీడ్కోలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో రైతాంగా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించు కోవడంలేదని ఆరోపించారు. వర్షాలు లేక, పంటకు సాగునీరు లేక వేసిన నారుమళ్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతాంగ పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివిరామకృష్ణారావు మాట్లాడుతూ గాలికి గడ్డి పోచలే ఎగిరిపోతాయని గడ్డపారలు లాంటి నాయకులు, కార్యకర్తలు పోరని పార్టీకి ద్రోహం చేసి వెల్లిన వారి గురించి పట్టించుకోమని గడ్డపారలాంటి కార్యకర్తలను తయారు చేసుకునే సత్తా బిఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. ఉన్న కొద్దిపాటి నాయకులు కార్యకర్తల గొంతు అధికార పార్టీ నాయకులను నిలదీస్తుందన్నారు. పదవీ వీడ్కోలు పొందుతున్న తాజా మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్య్ర కమంలో నాయకులు రూప్‌సింగ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, చల్ల హరిశంకర్, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, శ్రీనివాస్‌గౌడ్, దండ బోయిన శేఖర్, బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘంలో ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా పోచమ్మతల్లికి బోనాలు నిర్వహించారు. మానకొండూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం కులస్థులు ఇంటింటా బోనాలు చేసి డప్పుచప్పుళ్లతో ర్యాలీగా బయలుదేరి పోచమ్మ దేవాలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పిల్లాపాపలు, పాడిపశువులు ఆయురారోగ్యాలతో జీవించేలా చూడు తల్లి అంటూ పోచమ్మతల్లిని వేడుకున్నారు. ప్రతియేటా ఆషాడామాసంలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనావాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు డ్రైనేజీపై కూర్చున్న వ్యక్తులను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చౌల్ల రామారం స్టేజి వద్ద ఆదివారం ఉదయం రోడ్డు డ్రైనేజీ పై కూర్చున్న ఇద్దరు వ్యక్తులను ద్విచక్ర వాహనం ఢీ కొనగా గాయా లయ్యాయి. చౌల్లరామారం గ్రామానికి చెందిన నాగెల్లి స్వామిదాసు విశ్రాంతి కొరకు, దేవర్పులకు చెందిన జోగు యాదలక్ష్మి బస్సు కోసం వేచి చూస్తూ జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన డ్రైనేజీపై కూర్చున్నారు. అదే కొండగడపకు గ్రామ వాసి బోడ యాదగిరి తన ద్విచక్ర వాహనంపై తిరుమలగిరి వైపుకు ప్రయాణిస్తు డ్రైనేజీపై కూర్చున్న ఇద్దరు వ్యక్తులను ఢీ కొట్టారు. ఈ ప్రమాద ఘటనలో నాగెల్లి స్వామిదాసు కాలు విరగగా, యాదలక్ష్మి మోకాలికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారుడు బైక్ ఆపకుండా వెళుతుండగా వెంబడించిన స్థానికులు చిర్రగూడూర్ శివారులో అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం అందించారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108లో నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



*హాలియా, ప్రభాతవార్త. జులై 7:*

అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ చెదురుబెల్లి రాములుగౌడ్ కుమార్తె అక్షయ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీకోటిరెడ్డి అదివారం హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారిని అశీర్వదించారు. అయన వెంట బీఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, అవుల పురుషోత్తంయాదవ్, వెంకటరమణారెడ్డి, గోనే నరేందర్‌రావు, రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సురభి రాంబాబు, అంజాద్‌ఖాన్, షేక్ జలీల్, షరీఫ్‌సార్, కొట్టాల శ్రీను, గోన చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*డిండి, జూలై 7,ప్రభాతవార్త*



డిండిలోని జడ్పీ ఉన్నతపాఠశాలలలోని 2000-2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈసంరద్భంగా ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందులో చదివి నాగర్ కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్షరర్‌గా విధులు నిర్వహిస్తున్నా ఓ.అంజి అనే వ్యక్తి ఉత్తమ లెక్షరర్‌గా అవార్డ్ పొందినందుకు తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నరేష్. శ్రీశైలం, జ్ఞానేందం, అన్వర్, కేశవులు, క్రిష్ణ., రాకేష్, ప్రేమయ్య, చెన్నకేశవులు, నాగరాజు,రామస్వామి, రేణయ్య, సైదులు, సైదులు, బిక్షపతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న నకిరేకల్‌లో బోనాల పండుగ

*నకిరేకల్, జూలై 7,ప్రభాతవార్త*

నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలో ఈనెల 21వ తేదీన ఆదివారం ఆషాడ బోనాల పండుగను నిర్వహించనున్నట్లు శ్రీ స్వయంభూ కాళికామత దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర రవిశంకర్ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం సమావేశాన్ని నిర్వహించిన సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, ధీకొండ ప్రకాష్, ఉయ్యాల శ్రీను, మిర్యాల కనకయ్య, ఊర శ్రీనివాసులు, మార్త నాగయ్య, మెర రేణుకుమార్, పల్లెల యాదగిరి, వంటెపాక అంబేద్కర్, మాసరం సోమయ్య, దాసరి రామచంద్రయ్య, ధీకొండ ధనమ్మ, ఉయ్యాల సైదులు, బుచ్చాల వెంకన్న, బోడ సంతప్‌కుమార్, బెక్కంటి నాగరాజు పాల్గొన్నారు.




# మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- మర్రిపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ.16లక్షల అంచనాతో ఎనిమిది టాయిలెట్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కింద పలు ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల మరమ్మత్తు పనులు చేయించిందని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు పంపిణీ చేయించామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ కలెక్టర్‌తో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆవరణలో పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. అనంతరం వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి-కోరుట్ల ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి వంతెన పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన చేపట్టి వెంటనే అందుబాటులోకి తేవాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. పనులపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, జిల్లా అధికారులు, కస్తూర్బా గాంధీ విద్యాలయం బాధ్యులు తదితరులున్నారు.



## తరలివెళ్లిన వేములవాడ టిడిపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం వచ్చిన సందర్భంగా టిడిపి వేములవాడ



మండల అధ్యక్షుడు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను నాయకులు కలిశారు. అనంతరం టిడిపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నరసింహులుకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. అలాగే టిడిపి సీనియర్ నేత అరవింద్ గౌడ్‌ను కలిసి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వీర్నాల వెంకటేశం, కోనరావుపేట అధ్యక్షులు అంజా గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు బొల్లారం దేవయ్య, ఎర్రం రవీందర్, భాస్కర్ తదితరులున్నారు.

## గురు పూర్ణిమ ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

గురు పూర్ణిమ ఉత్సవాల పోస్టర్‌ను ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. రాబోయే ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని షిర్డీ సాయిబాబా స్వామివారి ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్ అధ్యక్షురాలు వారాల దేవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ఉపాధ్యక్షులు కోనమ్మగారి నాగరాజు, కార్యదర్శి గంప రాజేందర్ కోశాధికారులు కూర రమేష్, బండారి కుమార్, సంస్థ సభ్యులు ఎంబేరి నర్సయ్య, తొగరి వెంకటేశం, తడగొండ కృష్ణ స్వామి, రైకనపాట శ్రీనివాస్, నాగుల యాదగిరి, పీచర రవీందర్ రావు తదితరులున్నారు.



## చందుర్తి మండలంలో భారీ వర్షం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీ



వర్షానికి కొత్తపేట గ్రామంలో ఒర్రెలు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి పంటలకు కాస్త ఉపశమనం కలిగింది. మిగతా గ్రామాల్లో కూడా వర్షం కురిసింది.

## యువత సన్మార్గంలో నడవాలి

సిఐ బండారి కుమార్

వెంకటాపురం(నూగూరు), జూలై07, ప్రభాతవార్త: మండల పరిధిలోని కర్రివాని గుంపు, మల్లాపురం గ్రామాల్లో పోలీసులు ఆదివారం నాడు కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత సన్మార్గంలో నడవాలి అని దురఅలవాటులకి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు అభ్యసించి బంగారు భవిష్యత్‌కి బాటలు వేసుకోవాలని సూచించారు అలాగే అపరిచితులకి ఆశ్రయం కల్పించవద్దు అని అనుమానిత వ్యక్తులు గ్రామపరిసర ప్రాంతాల్లో సంచరిస్తే తమకి సమాచారం అందించాలని అసాం ఘీక శక్తుల పట్ల అప్ర మత్తంగా ఉండాలి అని యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్దాలకి దూరంగా ఉండాలి అని బడిఈడు పిల్లలను పాఠశాలకి భాద్య తగా తల్లిదండ్రులు పంపిం చాలని వారికి ప్రాధమిక విద్య అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అయన వెంట ఎస్సై కోప్పుల తిరుపతిరావు, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థిని వైష్ణవిని సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

**-పాఠశాల డైరెక్టర్ ల్యాదల యాదగిరికి ఎమ్మెల్యే గండ్ర ఘన సన్మానం**

గణపురం, జూలై 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్‌లో పదవ తరగతి ఫలితాలలో పది జీపీఏ సాధించిన ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్ సాధించిన విద్యార్థిని దుగ్యాల వైష్ణవిని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. నేటి సమాజంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వాల భవి ష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలలో మంచి విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న పాఠశాల ఉపాధ్యా యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి డైరెక్టర్ ల్యాదల యాదగిరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి అత్యున్నత ఫలితాలు సాధించేందుకు ఫ్రోబెల్ పాఠశాల ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు. పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థి వైష్ణవి తల్లిదండ్రులు దుగ్యాల వాణి లక్ష్మణరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

ములుగు, జూలై 7, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆదివారం ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వ తేదీ లోపు రూ. 2 లక్షలు రైతు రుణం మాఫీ చేసి చేయనుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా, బ్లాక్ కాంగ్రేస్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

### పాఠశాలలో పూడ్చిన ఇంకుడు గుంత

వెంకటాపూర్, జూలై 7, ప్రభాతవార్త

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట పాఠశాలలో ఎట్ట కేలకు ఇంకుడు గుంత పనులను అధికారులు పూర్తి చేశారు. పాఠశాలలో ఇంకుడు గుంత తీసి అసం పూర్తిగా పనులు చేయ డంతో వర్షాకాలం సీజన్ ప్రారంభంలో నీరు చేరి ప్రమాదకరంగా మారింది. దీనితో వార్త జిల్లా టాబ్లాయిడ్‌లో లక్ష్మీదేవిపేట పాఠశాలలో ప్రాణాంతక కుహరం అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ములుగు డీఈఓ జి. పాణిని పనులు పూర్తి చేసే దిశగా ఆదేశాలు జారీ చేశారు. దీనితో సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టరు చేత పనులు ప్రారంభించారు. ఇంకుడు గుంతలో కంకర, ఇసుక, సిమెంట్ రింగులు వేసి గుంతను పూడ్చి వేశారు. పత్రికలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి పాఠశాలలో ప్రమాదకర గుంతను పూడ్చివేయడం పట్ల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆషాడం మాసంలో మంత్రపురి మహిళల గోరింటాకు సందడి

**మంథని - ప్రభాతవార్త**

ఆషాడమాసాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో మహిళలు గోరింటాకు సందడి చేశారు. ఆదివారం స్థానిక తమ్మిచెరువు కట్టవీధిలోని జానకిరామ కళ్యాణ మండపంలో మంత్రపురి మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన గోరింటాకు సందడిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డితో పాటు పట్టణంలోని పలువార్డులకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆషాడమాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకుంటారని ఇలాంటి కార్యక్రమాల ద్వార సామూహికంగా మహిళలు గోరింటాకు పెట్టుకునే కార్యాక్రమాని ్న నిర్వహించటంతో సంతోషదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రపురి మహిళా సంఘం నిర్వాహ కురాలు రేపాల ఉమాదేవితో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. కాగా సామూహిక గోరింటాకు కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.



## మండల యాదవ మహాసభ అధ్యక్షునిగా మోహన్‌యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**మంథని - ప్రభాతవార్త**

అఖిల భారత యాదవ మహాసభ మంథని మండల అధ్యక్షునిగా మంథని మున్సిపల్‌పరిధిలోని బోయినిపేట గ్రామానికి చెందిన పర్శవేన మోహన్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అఖిల బారత యాదవ మహాసభ సమావేశంలో మోహన్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా పర్శవేన మోహన్‌యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా పెగడ శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా కనగంటి ఓదెలు యాదవ్, వేముల లచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బాస ఆశోక్ యాదవ్, జాయింట్ సె క్రటరీగా రాజవేన సదయ్యయాదవ్, కార్యదర్శిగా ఎలవేన సమ్మయ్య యాదవ్, యూత్ అధ్యక్షునిగా పిడుగు మల్లేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా దొరగోర్ల రవిందర్, ఉపాధ్యక్షునిగా పంచిక హర్షవర్ధన్ యాదవ్, జాయింట్ సెక్రటరీగా బురుగుల రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట్ల తిరుపతియాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దరవేన నర్సింహాయాదవ్, రాష్ట్ర నాయకులు పర్శ బక్కన్న యాదవ్, మాజీ సర్పంచ్‌లు కనవేన శ్రీనివాస యాదవ్, కట్టేకోళ్ల సదానందం యాదవ్, నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, అమ్మకూటి మల్లేశ్, సింగనవేన కుమార్, సల్పాల గట్టయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌కు సన్మానం

**మంథని - ప్రభాతవార్త**

వాకర్స్ ఇంటర్నేషనల్ అసోషియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్యలను ఘనంగా సన్మానించారు. స్థానిక బొక్కలవాగు కట్టపైన మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాకర్స్ అసోషియేషన్ నాయకులు మాట్లాడుతూ వాకింగ్ గురించి, జిమ్‌ల గురించి వివరించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి వాకింగ్, ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో వాకర్స్‌కు సరైన ట్రాక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ప్రత్యేంగా ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేస్తామని, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ స ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్‌గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ వి.రాజేందర్, డైరక్టర్ కెసి మూర్తి, సభ్యులు తిరుపతి, సంది సంపత్, కొట్టె లక్ష్మయ్య, వైద దశరథం,మంథని ఓపెన్ జిమ్ అధ్యక్షుడు కూర కోటేష్, సభ్యులు కొమురోజు శ్రీనివాస్, కౌన్సిలర్ వికె రవి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాల తొలగింపు లిస్టులో ములుగు జిల్లా లేనట్లే

**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల తొలగింపు లిస్టులో ఇక ములుగు జిల్లా లేనట్లేనని నిర్ధారణ అయ్యింది. ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం గ్రామ సభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో ములుగు జిల్లా తొలగింపు అనే దుష్ప్రచారానికి తెరపడింది. పంచాయతీ రాజ్, గ్రామీణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా పేరు మార్చడానికి శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ జిల్లాగా పేరు మార్చా లని ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు అప్పటి ప్రభు త్వాన్ని కోరారు. అయినప్పటికీ పట్టించుకోకపోవడంతో ములుగు జిల్లా పేరునే జిల్లా కొనసాగుతూ వచ్చింది. అయితే ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో అసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతీ రెండేళ్ల కోసారి జరుగుతుంది. దీనిని తాడ్వాయి మండల ప్రజల కోరిక మేరకు ఆ మండలాన్ని సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంగా పేరు మార్చారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా పేరు మార్చేందుకు చర్యలు కొనసాగుతుండటంతో జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర జూన్ 2, 2014 న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు జరిగింది. అప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కేవలం 10 జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ క్రమంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ చిన్న జిల్లాల ద్వారా ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకువచ్చి వారి అభివృద్ధికి పాటుపడవచ్చునని ఆశించి 10 రాష్ట్రాల నుండి 33 రాష్టాలకు వాటి సంఖ్యను పెంచారు. ఇక అప్పటి నుండి నేటి వరకు ములుగు జిల్లా పరిపాలనా యంత్రాంగం ఏర్పడి మొదటి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి పనిచేశారు. అయితే ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో ఆ తరువాత రాష్ట్రంలో జిల్లాల సంఖ్య కుదిస్తారని, అందులో ములుగు జిల్లా కూడా ఉందని, ములుగు జిల్లాను రద్దు చేస్తారనే ప్రచారం జరిగింది. దీనితో ఆందోళన చెందిన ములుగు జిల్లా ప్రజలు మంత్రి సీతక్క ఉండగా ములుగు జిల్లా రద్దు కాదనే ధీమాను వ్యక్తం చేయడమే గాక ఆమె దృష్టికి తీసుకెళ్లగా అదంతా దుష్ప్రచారమని మంత్రి తెలుపడంతో ఊపిరిపీల్చుకున్నారు. అనుకున్నదే తడవుగా మంత్రి సీతక్క చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోక్ సభ ఎన్నికల తర్వాత ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లా గా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ములుగు జిల్లా వ్యాప్తంగా ఈ విషయంపై అధికారులు ఆయా గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేవకరణ చేపట్టారు. వీలైనంత త్వరంలో గ్రామ సభల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా అధికారికంగా ప్రభుత్వం ప్రకటించ నుంది.




## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**

అనారోగ్యంతో బాధ పడుతున్న మంథని కెడిసిసి బ్యాంక్ మెనేజర్ దుమ్మని లక్ష్మణ్‌ను హైదరాబాద్ కూకట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కొలుకునేలా దేవుడు దీవించాలని వేడుకున్నారు.



## నాయిబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**గార్ల, జులై7 ప్రభాతవార్త:**

నాయిబ్రాహ్మణ సంఘం సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వానికి వినతి పత్రం పంపడం జరిగిందని మంగలి సంక్షేమసంఘం గౌరవ అద్యక్షులు జంపాల వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. తెలంగాణరాష్ట్రంలోని నాయిబ్రాహ్మణులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న సమస్యలనే తక్షణం పరిష్కారం చూపుటకు ప్రభుత్వం తమవంతుగా కృషి చేయాలని రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్న ప్రభాకర్,లకు లెటర్ పెట్టడం జరిగిందని పెర్కొన్నారు. అందుకు గాను మంత్రులకు, కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావులకు అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సై మరణానికి కారకులైన వారిపై కేసునమోదు చేయాలి

**గార్ల, జులై7 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్‌ను మానసిక ఆందోళలకు గురై ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిపై హత్యానేరం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు ఆదివారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ సామాజిక వర్గానికి చెందిన వాడుకావడంతో పైఅధికారి అగ్రకులం పిచ్చితో మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం మూలానే ఆత్మహత్యకు ప్పాడ్డారని ఆరోపించారు. కుల, మతరహిత సమాజ నిర్మాణంలో తనదైన పాత్రపోషించి ప్రజలందరికి సమన్యాయం జరిగే విధంగా కృషి చేయాల్సిన పోలీస్‌శాఖలో కులం రక్కసితో ఒక ఎస్సై స్థాయి అధికారి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. ఎస్సై మరణానికి కారకులైన వారిపై ఎస్సి,ఎస్టి ఎట్రాసిటి యాక్టు, హత్యానేరం కింద కేసు నమోదు చేసి వెంటనే విధుల నుండి తొలగించి అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనారోగ్యానికి గురైన మిత్రుడికి 50వేల ఆర్థికసాయం

**లింగాలఘణపురం, జూలై 7 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం జడ్పీఎస్ఎస్ నవాబుపేటలో 2002-03 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యను అభ్యసించిన పటేల్‌గూడెం గ్రామానికిచెందిన డి.శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నవాబుపేట, వడిచర్ల, పటేల్‌గూడెం గ్రామాలకు చెందిన బాల్యమిత్రులు అందరూ కలిసి రూ.50వేలు సేకరించి ఆ నగదును ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీనివాస్ నివాసంలో శ్రీనుకు గురువు ప్రకాష్ ద్వారా అందచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమృతం రాములు, ఉపేందర్, కుమార్, మహేష్, భాగ్యలక్ష్మి, కె.వరలక్ష్మి (సునీత), సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య ఎస్ఐ శ్రీనివాస్ అంత్యక్రియలు



**మొదటి పేజీ తరువాయి**

శ్రీరాముల శ్రీనివాస్ మృతిచెందాడు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం, నారక్కపేట గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌ను కుటుంబ సభ్యులు, స్థానికులు, దళిత సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అశ్రునయనాల మధ్య ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా హైదరాబాద్ నుండి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. స్థానికులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా ఎస్ఐ శ్రీనివాస్ మృతదేహాన్ని జాతీయ రహదారిపై ఉంచి మహాధర్నా నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడి వాహనాలు స్థంబించి పోయాయి. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల వేదింపులు తాలలేక ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ శ్రీనివాస్‌ది ప్రభుత్వ హత్యే అని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బంది ఒక దళిత ఎస్ఐని ఇలా వేదింపులకు గురి చేయడం రాజ్యాంగానికి విరుద్దమని ఈ ఆత్మహత్యకు కారకులైన సీఐ జితేందర్‌రెడ్డి సంబంధిత పోలీస్ సిబ్బందిని సర్వీసు నుండి తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మరోమారు రాస్తారోకో నిర్వహించారు.



ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించి బాధితుని కుటుంబానికి న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే పెద్ది డిమాండ్ చేశారు. మృతుని భార్యకు గ్రూప్-2 ఉద్యో గంతో పాటు, ఐదు ఎకరాల భూమి, రాజీవ్‌గృహాన్ని నిర్మించి ప్రభుత్వం అండగా నిలువాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఏసీపీ కిరణ్‌కుమార్ రాస్తా రోకో వద్దకు చేరుకొని స్థానికులు, వివిధ సంఘాల నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్దితో మాట్లాడి శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక తాజా మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు బానోతు సారంగపాణి, సట్ల శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**- భారీగా మోహరించిన పోలీసులు....**

ఎస్ఐ ఆత్మహత్య చేసుకొని మృతిచెందడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో ఆదివారం వేకువ జామునుండే భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్‌కుమార్, డిఎస్‌పి ఎస్‌కే అబ్దుల్‌రహెమాన్, పలువురు సిఐలు, ఎస్ఐలు పోలీసు బలగాలు అక్కడికి చేరుకొని భారీగా మోహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బాధిత కుటుంబాన్ని ఓదార్చడంతో పాటు వివిధ సంఘాల నాయకులను, గ్రామస్తులను శాంతింప చేశారు.

**-గ్రామానికి చేరుకున్న భద్రాద్రి ఎస్పీ....**

పై అధికారుల వేదింపుతో ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతదేహాన్ని స్వగ్రామమైన నారక్కపేట గ్రామానికి తీసుకురావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రాజీవ్‌రంజన్ నారక్కపేట గ్రామనికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించడంతో పాటు మృతుని కుటుంబాన్ని ఓదార్చారు.

**-ప్రభుత్వ లాంచనంగా జరగని అంత్యక్రియలు....**

పోలీస్‌శాఖ విధి నిర్వాహణలో అనేక సేవలందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకొని ఉన్నతాధికారి వేదింపులతో ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన శ్రీరాముల శ్రీనివాస్ అంత్య క్రియలను ప్రభుత్వ లాంచన ప్రాయంగా జరుపకపోవడం బాదాకరమని పలు సంఘాల నాయకులు స్థానికులు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మాటికి ఈ సంఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**మొదటి పేజీ తరువాయి**

గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ అన్నారు. ఆదివారం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జిల్లాలో ప్రారంభించారు. అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. మంత్రి జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి బోజనం చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో పాఠశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యాక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు.ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యచరణతో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాద్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా తక్కువ మొక్కలు నాటినప్పటికి వాటిని వందశాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలన్నారు. జాతీయ రహదారి, వాగులు ఇరువైపులా అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల అడిట్ నిర్వహించాలని అన్నారు. మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్‌గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని, రాజకీయాలకతీతంగా అందర్నీకలుపుకొని పనిచేయాలని, ఆర్అండ్‌బి శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరువైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలన్నారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. వర్షం కోసం ఆకాశం వైపు కాకుండా మొక్కల వైపు చూసే పరిస్థితి రావాలని, ఎక్కువ అటవీ ప్రాంతం మొక్కలు చెట్లు ఉన్న ప్రాంతాలలో సమృద్ధిగా వర్షపాతం ఉంటుందని తద్వారా స్థానిక రైతులకు వ్యవసాయానికి సమృద్ధి సాగునీరు అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగుజిల్లాలో 76-77 అటవీశాతం ఉందని దీని ద్వారానే ములుగుజిల్లాలో ఎక్కువ వర్షపాతం



నమోదు అవుతుందని కురిసిన వర్షపునీటిని నిల్వ చేయడం కోసం చెరువులు, కుంటలు, చెక్ డ్యాముల ద్వారా నిర్మాణం జరగాలని అటవీ ప్రాంతంలో కూడా చెక్ డ్యాముల ద్వారా నిర్మాణం జరగాలని అటవీ ప్రాంతంలో కూడా చెక్ డ్యాముల నిర్మాణాలు చేపట్టాలని దీని ద్వారా వర్షపునీరు నిల్వ ఉండటం ద్వారా అటవీ ప్రాంతంలో ఉండే అటవీ జంతువులకు అటవీవృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అడవులను నరకరాదని ప్రతి ఒక్కరు మొక్కల పెంచుటకు కృషి చేయాలని, ములుగు ప్రాంతాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసే ఫైల్ గవర్నర్ వద్ద పెండింగ్ ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఫైల్‌ను ముందుకు తీసుకువెళ్లడం జరిగిందని, త్వరలోనే మల్లంపల్లి మండల ఏర్పాటు, ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం అని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని సివిల్ సర్వీసెస్ ఇంజనీరింగ్ సాఫ్ట్‌వేర్ వైద్యులు ఇలా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మంత్రి పేర్కొన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, మెను ప్రకారం నాణ్యమైన బోజనం అందించాలన్నారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ఈగలు, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

**- వన మహోత్సవంలో 13లక్షల 40వేల మొక్కలు నాటడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం జిల్లాలో 13లక్షల 40వేల మొక్కలు నాటేందుకు కార్యచరణ రూపొందించామని వందశాతం నాటిన మొక్కల సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. మొక్కలు నాటే సమయంలో కరెంటు పోల్ దగ్గర పెట్టడం, రోడ్డుకు సమీపంలో నాటడం చేయకూడదని అన్నారు. చెట్ల సంరక్షణ ద్వారా భూ సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. రెవిన్యూ ప్లాంటేషన్ కింద 3వేల మొక్కలు, బ్లాక్ ప్లాంటేషన్ కింద 6లక్షల 90వేల మొక్కలు, హార్టీకల్చర్ మొక్కలు, 50వేలు అగ్రికల్చర్ మొక్కలు 1లక్ష, 2లక్షల మొక్కలు ఇండ్లకు పంపిణీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్లు నాటే మొక్కల సంరక్షణ కోసం అవసరమైన మేరకు ట్రీగార్డులు, వాటికి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్లకు అందించే మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను పౌరులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# వరంగల్ నగరానికి ముంపు తప్పేదెలా..?

## సిఎం ఆదేశాలు, మంత్రుల చొరవతో నగరాభివృద్ధిపై ఆశలు ప్రణాళికకు, పరిశీలనకు కదిలిన బల్దియా అధికారులు


*పోచమ్మ మైదాన్, జులై 07, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ నగరానికి వరద ముంపు తప్పేందుకు పక్కా ప్రణాళిక కార్యాచరణతో ఇటీవల నగరంలో జరిగిన సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లా మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి సమీక్ష సమావేశాలతో జిల్లా యంత్రాంగం కదిలింది. ఈ సందర్భంగా నగరంలోని ముంపు ప్రాంతాలను కలెక్టర్లు, కమిషనర్ నాలాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క వరుస సమీక్షా సమావేశాలతో వరంగల్ నగరాభివృద్ధిపై ప్రజలకు కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గొప్ప చరిత్ర కలిగిన ఓరుగల్లు నగరానికి ముంపు తప్పించడం ఎలా అనే కోణంలో క్షేత్రస్థాయిలో వాస్తవాలు పరిశీలించేందుకు స్వయంగా వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డా.సత్యశారద, పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, సంధ్యారాణి, అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా నాలాల పూడికతీత పనులు సరిగ్గా చేపట్టలేదని, కొన్నిచోట్ల అసంతృప్తి పనులపై కలెక్టర్లు అధికారులకు దిశానిర్ధేశం చేశారు.

**వరదలొస్తే ఏం చేయాలి..**

వరదలొస్తే ముంపు ప్రాంతాల ప్రజల తరలింపు, పునరావాస కేంద్రాలు, వసతులు, ఆహారం ఇతర ఏర్పాట్లకు సమగ్ర కార్యాచరణతో పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లా క లెక్టర్లు, కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగే సరికి ఇన్ని రోజులుగా నగరాభివృద్ధి తదితర అంశాలపై సమావేశాలకే పరిమితమైన సంబంధిత ఉన్నతాధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. భాగ్య నగరం తర్వాత భాగ్యవంతంగా అభివృద్ధిలో ఓ వెలుగు వెలగాల్సిన ఓరుగల్లు నగరం ఎప్పటిలాగే ముంపునకు గురవుతుందో లేదా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందో వేచి చూడాల్సిందే.



# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి పలు సమస్యల పట్ల వినతి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** జాతీయ రహదారి 563 వల్ల భూములు కోల్పోయిన రోడ్డు, కోల్పోయిన రైతుల ప్రయోజనార్థం సర్వీస్ రోడ్ వేయాలని, దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు బిజెపి జిల్లా నాయకులు బింగి కరుణాకర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలోని రైతుల ప్రయోజనం కోసం జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు వేసేలా ప్రతిపాదనలు చేయాలని సూచిస్తానని, దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేసేలా సిఎం దృష్టికి తీసుకెళ్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు 200 గజాల స్థలం కేటాయించాలి






- రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తాం
- టియుడబ్ల్యూజె(ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ గౌడ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని టియుడబ్ల్యూజె(ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ అన్నారు. ఆదివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగునూరి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. వివిధ వర్గాల సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కాకపోవడం బాధాకరమని అన్నారు. 10 ఏళ్ల తర్వాత జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నట్లు కనబడుతుందని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ 200 గజాల ఇండ్ల స్థలాలతోపాటు, ప్రత్యేక కోటా కింద ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పలు తీర్మానాలు చేసింది. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ 200 గజాల ఇళ్ల స్థలాలతోపాటు, ఇంటి నిర్మాణానికి 10లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే, జర్నలిస్టులందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే జర్నలిస్టులు పని చేసే వృత్తి ప్రమాదకరమైందని, ఈ నేపథ్యంలో జర్నలిస్టులందరికీ రైతు భీమా వలే 10లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి హెల్త్ కార్డులకు భిన్నంగా, ప్రత్యేకంగా జర్నలిస్టులందరికీ 10లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో అవసరమైతే జర్నలిస్టుల పరంగా చెల్లించే ప్రీమియంలో తాము భాగస్వాములు అవుతామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వ పరంగా మనకు రావాల్సిన హక్కులను సాధించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు వంశీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, గాండ్ల శ్రీనివాస్, దాడుల నివారణ కమిటీ చైర్మన్ సీపల్లి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పాలకుర్తి విజయ్ కుమార్, పోతరాజు సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, కోశాధికారి పెండ్యాల రాంకుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సంయుక్త కార్యదర్శి బాలసాని రాజయ్య, కెవిఎస్.వాసు, జక్కని సత్యనారాయణ, సురభి శ్రీధర్, కె.చంద్రమోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె బాలయ్య, బాల శివ ప్రసాద్, గిరవేణ రాకేష్, జ్యోతుల ప్రవీణ్, మహేందర్ రెడ్డి, జల్లి శంకర్, కెవల్‌మూర్తి యాదవ్, ఆరెల్లి మల్లేష్, ఆకుల రమేష్, దబ్బెట వంకర్, గడ్డం రవీందర్, శ్యాం, పెద్దపల్లి, మంథని, ధర్మారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి, అంకరి కుమార్, తిరుపతి రెడ్డి, కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్..** కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కమాన్‌పూర్‌లో జరిగిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల ప్రెస్‌క్లబ్ నియామకాన్ని చేపట్టారు. అధ్యక్షుడిగా బండ సాయి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల సురేష్ గౌడ్, కోశాధికారిగా గాదె బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎండి.జబ్బార్ ఖాన్, దండె కృష్ణ, ఆరెపల్లి శంకర్, పొన్నం నవీన్ కుమార్ ఎన్నికయ్యారు.

# గోవింద రాజుల స్వామి సన్నిధిలో
# ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ గోవింద రాజస్వామి వారి సన్నిధిలో వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సనుగుల శ్రీ గోవింద రాజుల స్వామివారిని ఆది శ్రీనివాస్ కుటుంబం ఇలవేల్పుగా కొలుస్తారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సనుగుల గోవింద రాజుల స్వామివారి దర్శనానికి విచ్చేయగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, రామిని సాయి, ఎగోలపు శ్రీనివాస్, కృష్ణ స్వామి, బొల్లిపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జగన్నాథ రథయాత్ర





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలో హరే రామా.. హరే కృష్ణ నామ స్మరణతో పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ వద్ద రథంలో బాలరాముడు, సుభద్రదేవి, జగన్నాథ ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసిన కృష్ణం వద్దే జగద్గురుం పెద్దాపూర్ ఇస్కాన్ భక్తులు రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయం మీదుగా పోలీస్ స్టేషన్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రాజకళామందిర్, వ్యవసాయ మార్కెట్, బస్ డిపో మీదుగా వెంకటరెడ్డి గార్డెన్ వరకు రథయాత్ర కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురవీధులన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తూ అందమైన ముగ్గులు వేశారు. రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరే రామా.. హరే కృష్ణ.. అంటూ రథం తాడును లాగుతూ ముందుకు సాగారు. ఈ రథయాత్రలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి స్వీకరించారు. అనంతరం యాత్రలో పాల్గొని పురవీధులను శుభ్రం చేశారు. అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు రథయాత్రలో పాల్గొని పూజలు నిర్వహించారు. కాగా స్వామి వారి సంకీర్తనం, ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో వారు కలిసి రథం లాగుతూ ముందుకు సాగారు. అనంతరం భక్తులు అన్న ప్రసాదం అందజేశారు. రథయాత్ర విజయవంతంగా జరగడానికి మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

- మాజీ జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం





**జమ్మికుంట, ప్రభాత వార్త:** నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేద ప్రజలకు వెంటనే పంపిణీ చేయాలని మాజీ జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం డిమాండ్ చేశారు. ఆయన ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ, తొలి సిఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం నిర్మాణ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ వందల సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు పంచకపోవడం మూలంగా అనేక మంది నిరుపేదలు కిరాయి ఇళ్లల్లో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలో ధర్మారం, కొత్త మార్కెట్ వద్ద వందల కొద్ది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి కూడా వాటిని పంచకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్మించిన అన్ని రెండు పడక గదుల ఇండ్లను పంచాలని జడ్‌పిటిసి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కొన్ని కారణాల వల్ల పంచకపోయినప్పటికి కూడా ఈ ప్రభుత్వం అయిన స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూం ఇండ్లను పంచాలని కోరారు. గతంలో జమ్మికుంట పట్టణ, మండల అధికారుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాల నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికి కూడా వాటికి మోక్షం జరగలేదని వారు గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు పంపిణీ చేయలేక పోవడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.